# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 26 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 34 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఏపీ ప్రగతిలో కొత్త భాగస్వామ్యం

### ఆస్ట్రేలియా పర్యటనపై లోకేశ్



**అమరావతి, అక్టోబర్ 25 (నినాదం):** ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ





### బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడిని ప్రశ్నించిన పోలీసులు

బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం

ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ

కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి

వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, అక్టోబర్ 25 (నినాదం):** కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న ..మిగతా 2లో

### మరో బస్సు ప్రమాదం

ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులకు గాయాలు

ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 45 మంది 2

## 'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్


### అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్

ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను

గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం

తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



**అమరావతి, అక్టోబర్ 25 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ..మిగతా 2లో



## మా లొంగుబాటు ద్రోహం కాదు..

### బస్వరాజ్ తీసుకున్న నిర్ణయమే: మావోయిస్టు మాజీ నేత ఆశన్న

మావోయిస్టు పార్టీ ఆరోపణలను ఖండించిన ఆశన్న

**హైదరాబాద్, అక్టోబర్ 25 (నినాదం):** తమ లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ చేస్తున్న ఆరోపణలపై మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న (రూపేశ్) సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కోవర్టులుగా పనిచేసి పార్టీకి ద్రోహం చేశామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సాయుధ పోరాటాన్ని విరమించాలనే నిర్ణయం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు (బస్వరాజ్) బతికుండగానే ఆయన నాయకత్వంలో తీసుకున్నదేనని ..మిగతా 2లో

## 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యం

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఢిల్లీలో ఆధునీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి

2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి

విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ

దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (నినాదం):** "గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణుల మయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని ..మిగతా 2లో

## ఈ దశాబ్దం మోదీదే

### సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు

ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాల అమలు

జాతీయ వార్తా సంస్థ ఇంటర్వ్యూలో చంద్రబాబు 2

## చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

### హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ

పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు



**హైదరాబాద్, అక్టోబర్ 25 (నినాదం):** అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ..మిగతా 2లో

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

### జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి

లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు

పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 25 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ..మిగతా 2లో

## నా ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

### కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు



హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు

నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత

**నిజామాబాద్, అక్టోబర్ 25 (నినాదం):** గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె ..మిగతా 2లో

## లాలూ, రబ్రీ ప్రభుత్వం వస్తే మళ్లీ ఆటవిక పాలనే

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం

తెలంగాణలోని ప్రాంతాలకు కూడా వర్షప్రభావం

మంగళవారం నాటికి తీవ్ర తుపాన్‌గా మారే ప్రమాదం 2





# మరో బస్సు ప్రమాదం..

**పల్నాడు, అక్టోబర్ 25 (నినాదం):** కర్నూలు జిల్లాలో శుక్రవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 19 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ఘటనను మరిచిపోకముందే ఏపీలో మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ వద్ద మరో బస్సు ప్రమాదానికి గురైంది. ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను దాచేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిర్యాలగూడ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు దాచేపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎదుట మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ వైపు నుంచి దాచేపల్లి కి వస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. అద్దంకి నార్కెట్ పల్లి హైవే రహదారిపై వేగంగా వస్తూ ముందుగా వెళుతున్న లారీని వేగంగా ఢీకొట్టడంతో బస్సు ముందు భాగం మొత్తం నుజ్జునజ్జు అయింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

మరో ఘటనలో హైదరాబాద్ పెద్ద అంబర్పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఇవాళబస్సు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రావెల్స్ బస్సు బోల్తా పడడంతో అందులోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను ఆంబులెన్స్లో ఆస్పత్రికి తరలించారు. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా ఈ బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులున్నట్లు అధికారులు తెలిపారు. వరుస బస్సు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## కర్నూలు బస్సు దుర్ఘటనలో
# వీడిన మిస్టరీ

మొదటి పేజీ తరువాయి...

డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

## లాలూ, రబ్రీ ప్రభుత్వం వస్తే
# మళ్లీ ఆటవిక పాలనే

**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (నినాదం):** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్ బీజేపీ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన మాటల జోరును పెంచారు. శనివారం ఖగారియాలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన షా.. ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు. ఎన్డీయే సర్కారు బీజేపీని అభివృద్ధిపథంలో నడిపించిందని అమిత్ షా అన్నారు. మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు. లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్డీయేని గెలిపిస్తే అభివృద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు. ఎన్డీయే కూటమి ఐదుగురు పాండవులతో కూడిన కూటమి అని, ఈ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అన్నీ విజయాలేనని షా అన్నారు. ఈ మహాఘట్బంధన్, లఠ్బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని షా ఆరోపించారు. 'వాళ్లు బీహార్‌ను అభివృద్ధి చేస్తారా..?' అని ప్రశ్నించారు. నయాపైసా కూడా అవినీతికి పాల్పడని నరేంద్రమోదీ, నితీశ్‌కుమార్‌లతోనే బీహార్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న
# వాయుగుండం

**అమరావతి, అక్టోబర్ 25 (నినాదం):** ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర - వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. 26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# మా లొంగుబాటు ద్రోహం కాదు..

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. ఈ మేరకు లొంగిపోయిన ఇతర మావోయిస్టులతో కలిసి ఆయన ఓ వీడియోను విడుదల చేశారు.

"మావోయిస్టు పార్టీ నుంచి ఎవరు బయటకు వచ్చినా ద్రోహులు అనడం పరిపాటి. అందుకే మొదట స్పందించవద్దని అనుకున్నాం. కానీ, పార్టీకి జరిగిన నష్టానికి మేమే కారణమని, కోవర్టులుగా పనిచేశామని ఆరోపించడంతో సమాధానం చెప్పాలని ఈ వీడియో చేస్తున్నాం" అని ఆశన్న తెలిపారు. అడవి మార్గాన్ని వీడే క్రమంలో సాయుధ పోరాట విరమణ, శాంతి చర్చలు అనే రెండు అంశాలపై చర్చ జరిగిందని, చివరికి సాయుధ పోరాట విరమణకే మొగ్గు చూపినట్లు వివరించారు. ఈ చర్చలన్నీ ఏప్రిల్-మే నెలల్లో బస్వరాజ్ నాయకత్వంలోనే జరిగాయని, ఇప్పుడు ఆయన చనిపోయారు కాబట్టి తిరిగి వచ్చి చెప్పలేరనే ధైర్యంతో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆశన్న విమర్శించారు.

సాయుధ పోరాట విరమణ విషయంలో బస్వరాజ్ రాసిన చివరి లేఖను పార్టీలోని కొందరు కీలక నేతలు దాచిపెట్టారని ఆశన్న సంచలన ఆరోపణలు చేశారు. "మే 18న బస్వరాజ్ తన చివరి లేఖ పంపిన తర్వాతే ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆ తర్వాత నేను కొందరు కేంద్ర కమిటీ సభ్యులను కలిసి ఆ లేఖను చూపించాను. మనం ఎలాంటి తప్పు నిర్ణయం తీసుకోలేదని, పార్టీని కాపాడుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని బస్వరాజ్ ఆ లేఖలో స్పష్టంగా రాశారు. అయితే మే 13న ఆయన కేంద్ర కమిటీ సభ్యులందరికీ రాసిన లేఖను మాత్రం ఒకరిద్దరు చదివి, మిగతావారికి ఇవ్వకుండా దాచిపెట్టారు. ఆ లేఖ బయటకు వస్తే వాస్తవాలు తెలుస్తాయనే భయంతోనే ఇలా చేస్తున్నారు" అని ఆశన్న ఆరోపించారు.

ఈ విషయంలో పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజాస్వామ్యవాదులు తమ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆశన్న మండిపడ్డారు. "హైదరాబాద్‌లో కూర్చుని ఆయుధాలే ముఖ్యమంటున్నారు. మా శవాలు వస్తే ఎర్రజెండాలు పట్టుకుని ఊరేగింపులు చేద్దామనుకుంటున్నారా? దారులన్నీ మూసుకుపోయినప్పుడు ఏ లక్ష్యం కోసం ప్రాణత్యాగం చేయాలి?" అని ఆయన ప్రశ్నించారు. పౌరహక్కుల సంఘాల నేతలు రెండు వైపులా వాదనలు వినకుండా ఏకపక్షంగా ఎలా నిర్ధారణకు వస్తారని నిలదీశారు. తాము అందుబాటులోనే ఉన్నామని, వాస్తవాలు తెలుసుకోవాలంటే తమను సంప్రదించవచ్చని సూచించారు. తమలో ఇంకా విప్లవతత్వం ఉందని, ఎలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం తాము లొంగిపోలేదని ఆశన్న స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, ప్రజల మధ్య ఉండి ప్రజా పోరాటాల్లో పాల్గొంటామని తెలిపారు. త్వరలోనే అందరి సలహాలు తీసుకుని తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

# ఈ దశాబ్దం మోదీదే

**అమరావతి, అక్టోబర్ 25 (నినాదం):** ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ (ఖఓ ఓనీటతి)దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

### ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన

దుబాయ్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు.. పెట్టుబడులే లక్ష్యంగా మూడు రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో.. 25 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు.. గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులతోనూ సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ఉన్న వనరులు.. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు.. ఇలా అన్ని వివరించారు సీఎం చంద్రబాబు.. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సిఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనేందుకు రావాల్సిందిగా అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు.. దుబాయ్‌లో తెలుగు ప్రజలతో నిర్వహించిన డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కీలక వ్యాఖ్యలు చేవారు.. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 30 ఏళ్లుగా దుబాయ్ వస్తున్నా కానీ, ఈ సారి దుబాయ్ లో తెలుగు ప్రజలు చూపిస్తున్న ఉత్సాహం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు..



## చిరు అనుమతి లేకుండా
# ఫోటోలు పేర్లు వాడరాదు

మొదటి పేజీ తరువాయి...

ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది




మొదటి పేజీ తరువాయి...

పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.




## 2047 నాటికి దేశంలో
# 350 విమానాశ్రయాలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు. ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

# నా ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది



కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

## 'మొంథా' తుపాను ముప్పుతో
# ఏపీకి రెడ్ అలెర్ట్

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. "ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి" అని చంద్రబాబు నిర్దేశించారు. తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT KUSHAIGUDA**
**O.S. No.742 OF 2025**

Between:
**SRI. S.S. SONWALKER** alias SATISH SHANKAR RAO SONWALKAR ...Plaintiff

**And**

MANDAL REVENUE OFFICER, KAPRA MANDAL, Medchal- Malkajgiri District & Another... Defendant Nos.1& 2

To,
ALL CONCERN

**NOTICE TO DEFENDANT NO.2 (ALL CONCERN)**

WHEREAS THE ABOVE NAMED PETITIONER HAS BEEN FILED A PLAINT FILED UNDER SECTION 26 RW UNDER ORDER VII RULE 1 TO 7 OF C.P.C VIDE O.S NO.742 OF 2025 BEFORE THE HON'BLE COURT OF THE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT KUSHAIGUDA AGAINST YOU AND THE SAME IS POSTED ON 17-11-2025 FOR YOUR APPEARANCE.

YOU ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 17-11-2025 AT 10.30 A.M EITHER IN PERSON OR THROUGH ADVOCATE FAILING WHICH THE PETITION WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.

**BY ORDER OF THE HONBLE COURT,**

IN THE HON'BLE COURT OF THE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT KUSHAIGUDA
ADVOCATE FOR THE PLAINTIFF:

**G.DURGA PRASAD,**
M.B.A., B.L, I.R.P.M
Plot No.308, Street No.8-N,
Bhavani Nagar, Kapra, ECIL Post,
Hyderabad - 500 062.
CELL: 9849708498

**IN THE COURT OF HON'BLE MACT-CUM-VIII ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT:: AT L.B. NAGAR**
O.P. No. 592 of 2023

**Between:**
**Ch.Haritha** @Ketha Haritha ...Petitioner

**AND**

Mohammed shafi & others ...Respondents

**NOTICE**

To
(R1) Mohammed shafi S/o.Mohammed Ansar, Age: Major, Owner Cum Driver of DCM No.AP 20 TB 6377, R/o.H.No 18-2-35/A4, Gazimilath colony, Chandrayangutta, Hyderabad.

(R2) Rafeeq Ahmed Khan S/o. Mustafa Ahmed Khan, Age:major, Owner Cum Driver of DCM No. AP 20 TB 9517,R/o.H.No. 9-4-29/13/a/12, Hakeempet, Rajendranagar,R.R.District.

Please take notice that the above named petitioner has filed the above OP case against you & others for grant of compensation U/s. 166 of MV Act due to injuries. sustained to him in the road accident. That the above case posted on 04-12-2025 at about 10:30 A.M for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.

**//BY ORDER OF THE COURT//**
**B. SOMAIAH B.MAHESH**
Advocates
Office at 4-9-530, Raja Rajeswari colony, Hayathnagar, R.R.District

**NOTICE**
**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDEGE- CUM- CHIEF JUDICIAL MAGISTRATE, AT: MALKAJGIRI**
**O.S No. 728 OF 2025**

BETWEEN :
**1.Smt. Dasari Sujatha**, W/o. Late Dasari Shiva Koteshwarlu,Aged About 49 Years,Occ : House wife.
**2. Smt. Dasari Mounica**,D/o. Late Dasari Shiva Koteshwarlu,Aged about 32 year, Occ : Housewife.
**3.Dasari Sreelekha**, D/o. Late Dasari Shiva Koteshwarlu,Aged about 30 years, Occ: Advocate.
**4. Dasari Srikanth**, S/o. Late Dasari Shiva Koteshwarlu, Aged about 25 years, Occ: Student,
**All R/o H No. 9-91/9/11, Ashok Nagar colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri Dist, Telangana-500092.** ***...Plaintiffs***

AND

1. **The Tahasildar, Medipally Mandal, Medchal - Malkajgiri District.**
2. **The Tahasildar, Rayaparthy Mandal, Warangal District.**
3. **All Concerned , Telanagana District.** **...Defendants**

Please take notice that the above-mentioned case is filed against you by the Plaintiff Dasari Sujatha and Others in the court of the Hon'ble Principal Senior Civil Judge, at Malkajgiri Court was pleased to order for steps by way of publication of notice in Ninadam (Malkajgiri Edition ), Newspaper for your appearance before this Hon'ble Principal Senior Civil Judge. Therefore, the same is hereby published hence take notice.

As per the Order by the Hon'ble Principal Senior Civil Judge, you have to attend the said Hon'ble Principal Senior Civil Judge on **07/11/2025 at 10: 30 A.M** either by person or through an authorized advocate and answer the claim of the Suit, in the above case without fail to protect your interest.

**( BY ORDER OF THE COURT )**
**K. Bhanu Priya,Counsel for Plaintiff**
1-9-52/E/1, Street No. 18,Ramnagar, Hyderabad-20.**Ph No.9059899231**.

# ఇంకెన్ని చూడాలో..!!

రెండ్రోజుల కిందటే
అదుపు తప్పి లారీ బోల్తా..

తాజాగా ట్రాలీ ఆటోని
ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..

పెద్ద ప్రమాదం కాకున్నా..
వరుస ఘటనలతో ఆందోళన..

పై నుండి లీకేజీలు..
కింద నిత్యం గుంతలు..

ప్రమాణం ప్రహసనంగా
రైల్వే అండర్ బ్రిడ్జి..

అధికారులు స్పందించేనా..
నివారణ చర్యలు చేపట్టేనా..??





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం) :** కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరుస ప్రమాదాలతో ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఏడాది కిందట ఈ బ్రిడ్జి మూలమలుపు వద్ద లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, రెండు రోజుల కిందట యాష్ ట్యాంకర్ బోల్తా పడిన ఘటన లో కూలీలకు పెను ప్రమాదం తప్పింది. శనివారం ఉదయం 7.30గంటల సమయంలో ట్రాలీ ఆటోను మణుగూరు ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో అందరూ క్షేమంగానే ఉన్నా రు. కానీ ఈ మూడు ప్రమదాలు జరిగిన ప్రదేశం మాత్రం ఒక్కటే కావడం ఇక్కడ గమనించాల్సిన విషయం. మూలమ లుపు వద్ద వాహనాలు నడిపేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకో కపోవడ మా..?? అతివేగమా..?? నిర్మాణ లోపమా..?? అన్న కారణాలు ఏమైనప్పటికీ వరుస ప్రమదాలు పట్టణ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నా యి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

**మూడు రోజుల వ్యవధిలోనే మరో ఘటన..**

లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ మామిడి తోటకు చెందిన ఐదుగురు కూలీలు రామవరంలో ఓ ఇంటికి స్లాబ్ వేసేందుకు కాంక్రీట్ మిక్సర్ తో పాటు ట్రాలీలో వెళ్తున్నారు. వారి వెనుక నుండి వేగంగా వచ్చిన పాల్వంచకు చెందిన యాష్ ట్యాంకర్ అండర్ బ్రిడ్జి మూలమలుపు వద్ద వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు కూలీలకు ప్రాణా పాయం తప్పింది. ఈ ప్రమాదంలో లారీని తొలగించేందుకు బారికేడ్లు అడ్డుపెట్టారు. ఈ క్రమంలో శనివారం ఉదయం హొటళ్లకు మిన రల్ వాటర్ క్యాన్లతో వెళ్తున్న ట్రాలీ ఆటో బారికే డ్లను తప్పించే క్రమంలో మణుగూరు నుండి మిర్యాలగూడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటోని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం దెబ్బతిన్నది. ప్రయాణికులు, ట్రాలీ డ్రైవర్ కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ ప్రమాదం కూడా సేమ్ స్పాట్ లో జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళన గురవుతున్నారు.

**పై నుండి లీకేజీలు.. కింద నిత్యం గుంతలు..**

అండర్ బ్రిడ్జి పైన ఉన్న పైపుల నుండి నిత్యం నీరు లీకవుతున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో బురద నీటి గుంతలు ఏర్పడి దుర్వాసన వెదజల్లడంతో పాటుగా, నిత్యం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. అండర్ బ్రిడ్జి గోడలు ఊట నీటితో నిరంతరం తడిగా ఉంటున్నా యి. అటు బురదనీరు మూలంగా ఇటు పెద్ద పెద్ద గుంతల మూలంగా రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. అంతేకాకుండా బ్రిడ్జి పక్కనే ఉన్న మురికి కాలువ పొంగినా, రామా టాకీస్ వెళ్లే మార్గంలో ఉన్న వివిధ దుకాణాల వ్యర్థ జలాలు కూడా ఈ బ్రిడ్జి కిందకి చేరుతుండడంతో సమస్య మరింత ఎక్కువ ఉంటోంది. ఇలాంటి పరిస్థితి ఎదురైన ప్రతీ సారి చేస్తున్న మరమ్మతులు, ప్యాచ్ వర్క్ లు తాత్కాలికమే కావడంతో నిధులు వృథా అవుతున్నాయి తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ఈ సమస్యపై అధికారులు శ్రద్ధ చూపాలని, లేని పక్షంలో పైపులైన్ లీకేజీల మూలంగా అండర్ బ్రిడ్జికి ముప్పు తప్పదని స్థాని కులు హెచ్చరి స్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జి మూలమ లుపుల వద్ద ప్రమదాలు జరగకుండా తగిన చర్య లు తీసుకోవాలని, నిత్యం లీకేజీలను అరికట్టడంతో పాటు బ్రిడ్జి కింద ప్యాచ్ వర్కులు కాకుండా శాశ్వత పరిష్కారం చూ పాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: | డిమాండ్ నోటీసు తేదీ: |
|---|---|---|
| | 08.04.2024 | 23.09.2025 |
| **1) బొందిలి ధరంపాల్ సింగ్ తండ్రి బొందిలి రాజ్‌కమల్ సింగ్,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి:క్లినిక్, నివాసం: ఇంటి నెం. 19-152/1, విజయ నగర్ కాలనీ, హాజీపల్లి రోడ్, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్ (మం॥), కెవి రంగారెడ్డి (జిల్లా), పిన్‌కోడ్: 509216, ఫోన్ నెం. 9703385614. **2) గల్లా సురేష్ తండ్రి జి శ్రీమయ్య,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్, నివాసం: ఇంటి నెం. 2-49, అమీర్‌పేట్ (గ్రా॥), మహేశ్వరం (మం॥), రంగారెడ్డి (జిల్లా), పిన్‌కోడ్: 509216, ఫోన్ నెం. 9550449783. **3) మహబూబ్ తండ్రి రాజబలి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 8-211, కాజీపూర్, శ్రీనివాస కాలనీ, ఫరూఖ్ నగర్, షాద్ నగర్ (మం॥), రంగారెడ్డి (జిల్లా), పిన్‌కోడ్: 509216, ఫోన్ నెం. 8522861588. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 23,67,767/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**SHADNTF2303270008 - స్థిరాస్తి యొక్క వివరణ షెడ్యూల్ "ఎ": బొందిలి ధరంపాల్ సింగ్** పేరున ఉన్న ఆస్తి, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, సోలిపూర్ వద్ద సర్వే నెం. 157లో 325.00 చ॥గ॥లు లేదా 271.73 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 30/7 గల ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 30'-00" అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 30/4, **ఉత్తరం:** ప్లాట్ నెం. 30/8, **దక్షిణం:** రోడ్డు మరియు ప్లాట్ నెం. 30/7బి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 25.10.2025
ప్రదేశం: రంగారెడ్డి
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: | డిమాండ్ నోటీసు తేదీ: |
|---|---|---|
| | 30.06.2018 | 19.09.2025 |
| **1) మొహమ్మద్ అహ్మెద్ అలి తండ్రి మొహమ్మద్ జహంగీర్ అలి,** వయస్సు: 60 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్, నివాసం: ఇంటి నెం. 1-5-28, న్యూ టౌన్, మహబూబ్ నగర్ (మం॥), మహబూబ్‌నగర్ (జిల్లా), పిన్ కోడ్: 509001, ఫోన్ నెం. 9848653485. **2) పర్వీన్ నసీమున్నీసా భర్త మొహమ్మద్ షమీ,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-10-19/5/బి1, షాసాహెబ్ గుట్ట, మహబూబ్ నగర్ (మం॥ & జిల్లా), పిన్ కోడ్: 509001, ఫోన్ నెం. 9000864877 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 20,75,212/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

**MHBNRTF1706290011 - స్థిరాస్తి యొక్క వివరణ షెడ్యూల్ "ఎ":** మొహమ్మద్ అహ్మెద్ అలి పేరున ఉన్న ఆస్తి, మహబూబ్‌నగర్ రీజియన్, మహబూబ్‌నగర్ సబ్ జిల్లా, కోడూర్ గ్రామ పంచాయతీ మరియు గ్రా॥, సర్వే నెంలు. 476, 477/ఎ, 477/ఎఎ, 480/ఎ, 481, 482, 483/ఎఎ/2 మరియు 487/ఎ మరియు ప్లాట్ నెం. 192లో 125 చ॥గ॥లు, ప్లాట్ నెం. 193లో 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 194లో 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 195లో 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 196లో 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 198లో 168.33 చ॥గ॥లు, ప్లాట్ నెం. 199లో 164.16 చ॥గ॥లు, ప్లాట్ నెం. 200లో 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 201లో 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 202లో 150 చ॥గ॥లు, పైన పేర్కొన్న అన్ని ప్లాట్ల యొక్క సరిహద్దులు: **తూర్పు:** 25 అడుగుల రోడ్డు మరియు ప్లాట్ నెం. 197, **పడమర:** 25 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** 25 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 25 అడుగుల రోడ్డు. **165 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ప్లాట్ నెం. 57 సరిహద్దులు: తూర్పు:** 25 అడుగుల రోడ్డు, **పడమర:** ఇతరుల భూమి, **ఉత్తరం:** 25 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 25 అడుగుల రోడ్డు. **ప్లాట్ నెం. 58, 58/ఎ, 58/బి, 59 మరియు 59/బి లలో ఒక్కొక్క ప్లాట్ 150 చ॥గ॥ల విస్తీర్ణము కలిగి ఉంది మరియు అన్ని ప్లాట్ల సరిహద్దులు: తూర్పు:** 25 అడుగుల రోడ్డు, **పడమర:** 25 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** 25 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 25 అడుగుల రోడ్డు. **పైన పేర్కొన్న 18 ప్లాట్ల మొత్తం 698 చదరపు గజాలు లేదా 2255.79 చదరపు మీటర్లు.**

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 25.10.2025
ప్రదేశం: మహబూబ్‌నగర్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల
# విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుంది

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**సిద్దిపేట (నినాదం):** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం 200 కోట్ల రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరి జన సంక్షేమ, మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యా లయమును సందర్శించి విద్యార్థులతో సంభాషించి గురుకులంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి వారికి అదనంగా కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించిన విద్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాటా డుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు అధిక ప్రాధా న్యత నిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖను ముఖ్యమంత్రి వద్దనే ఉంచుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర మంత్రిగా గురుకుల విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యా ర్థులకు అందిస్తున్న విద్యా భోజన, వసతి సౌకర్యాలను నేరుగా తెలుసుకోవ డానికి వచ్చానని అన్నారు. ఈ గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇతర రిపేర్ల కోసం 15 లక్షలు మొత్తం 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి 200 కోట్లతో 25 ఎకరాల సువిశాల స్థలంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యా ప్తంగా ఏర్పాటు చేస్తున్నామని అందులో మైనారిటీ విద్యా ర్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తామని అన్నారు. గురుకుల విద్యాల యాల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం లాంటి గొప్ప విద్యా సంస్థలలో ప్రవేశం పొందుతున్నారని అందుకు గురుకుల విద్యాసంస్థల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో బడ్జెట్ పరంగా సమస్యలు రాకుండా చూస్తామని టీచింగ్ మరియు నాన్ టీచ్చింగ్ స్టాఫ్ సాలరీకి ఇలాంటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారంతో కూడిన మెనూ నిర్ణయించి అన్ని గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లో మెనూ ఖచ్చితంగా అమలు చేసి భోజనం పరంగా విద్యార్థులు ఇబ్బంది రాకుండా అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో చురుగ్గా పనిచేస్తూ ప్రతిరోజు గురుకులాలు , సంక్షేమ హాస్టల్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ సమాచారం అందిస్తే వెంటనే అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే. హేమావతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే మంచి విద్యా ముఖమని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆర్ సి ఓ, డిసిఓ నరసింహచారి, విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు
# నిబంధనలు పాటించాలి

మోటార్ వెహికిల్
ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య

భద్రాచలం ఎంవీఐ ఆధ్వర్యంలో
ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రా చలం టౌన్ లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పుల్ల య్య ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల మీధ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆర్ టి సి బస్టాండ్ ఎదురుగా ప్రైవేట్ ట్రావెల్ అడ్డాలో నిలిపి ఉన్న అన్నీ బస్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్ని భద్రత, వాహనం ఫిట్‌నెస్ కి సంభందించిన వాటిమీద పూర్తి స్థాయిలో విచారణ చేసారు. అంతేకాకుండా వాహనం నడిపే డ్రైవర్ ఆరోగ్య పరిస్థితులు, వారి వయస్సు గురించి క్షుణ్ణంగా వివరాలు సేకరించారు. ప్రయాణికుల నుంచి అధిక మొత్తంలో వసూళ్లు చేస్తు ట్రావెల్ ఏజెన్సీలు నిర్వహిస్తున్న బస్సుల యాజమాన్యం, అధే రీతిలో ప్రయాణీకుల భద్ర తకి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా తగిన భద్ర తా ప్రమాణాలు కూడా పాటించాలన్నారు. ఇక నుంచి నిత్యం పగలు, రాత్రి బస్సుల తనిఖీలు నిరంతరంగా కొనసాగిస్తామని, బస్సుల నిర్వాహ ణలో లోపం ఉన్నట్లైతే నిర్లక్ష్యాన్ని వహించే యజ మానులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం) :** ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమం రాబోయే సోమవారం సాధారణంగా జరిగే కలెక్టరేట్ మీటింగ్ హాల్ (ఐడిఓసి) లో కాకుండా, ఆర్.డి.ఓ కార్యాలయం సమావేశ మందిరం(రూమ్ 3) వనపర్తిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 27వ తేదీన ఎక్సైజ్ శాఖ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్ర మం నిర్ణయించబడిన కారణంగా ప్రజావాణి ప్రదేశం తాత్కాలి కంగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదు దారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విష యాన్ని గమనించి నిర్దిష్ట సమయానికి ఆర్.డి.ఓ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి, అక్టోబర్ 25 (నినాదం) :** పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవా లని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. మండల కేంద్రంలోని శివ సాయి కాటన్ స్పిన్నింగ్ జిన్నింగ్ మిల్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువ ఉండి, చెత్తాచెదారం లేని నాణ్య తగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.8110 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పార్టీ జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ జెడ్పిటిసిలు జంగిటి నరసింహ యాదవ్, హరిలాల్ నాయక్, ఉజ్జని నరేందర్ రావు, గుండ్లపల్లి నరసింహారెడ్డి, గుణమని శ్రీశైలం యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, బగ్గు నాయక్, గోపాల్ రెడ్డి, మిల్లు యజమానులు రామకృష్ణ రెడ్డి, రాజు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వేణు కుమార్, బయ్యర్ రవికుమార్, ఎంపీడీవో సుజాత, ఏ ఈ ఓ లు నరసింహ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై
# అనుచిత వ్యాఖ్యలు

**సైబరాబాద్ కమిషనరేట్లో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఫిర్యాదు**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 25 (నినాదం) :** ఎక్స్ హ్యాండిల్ లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పట్ల అనుచిత వాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని సైబరాబాద్ కమీషనరేట్ కార్యాలయంలో ఏసీపీ సైబర్ క్రైమ్ పిఎస్ ఏ రవీందర్ రెడ్డికి మేడిపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సూర్యరెడ్డి, మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి, శివ యా దవ్ తదితరులు ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మీద కొంత మంది సామాజిక మాధ్యమాల్లో పలుమార్లు వ్యక్తిగతంగా దూషిస్తూ హద్దు మీరి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీపీకి ఫిర్యా దు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా స్పందించిన సైబర్ క్రైమ్ ఏసీపీ వెంటనే ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని వారు వివరించారు.



# అపురూప అలంకరణలో శ్రీనివాసుడు



**అల్వాల్, అక్టోబర్ 25( నినాదం) :** అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం. అలంకార ప్రియుడు శ్రీనివాసుడు కలియుగంలో భక్తులను రక్షించడానికి తానే స్వయంగా వైకుంఠ నుండి వెలసిన కలియుగ నివాసుడు, ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి కార్తీక శనివారం సందర్భంగా శ్రీనివాసుడికి అద్భుత అలంకరణ చేసిన అలంకార బ్రహ్మ, ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు. కార్తీక శనివారం కావడంతో భక్తులు స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

# మాగంటి సునీతపై అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటు

**మంత్రులపై మాజీ మంత్రి పువ్వాడ మండిపాటు**





**ఖమ్మం, అక్టోబర్ 25(నినాదం):** దివంగత శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పై కాంగ్రెస్ మంత్రులు అవమానకరంగా మాట్లాడటం సిగ్గుచేటు అని, ఇది తెలంగాణ మహిళా లోకాన్ని అవమానించడమే అవుతుందని అన్నారు. శనివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వెంగళరావునగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ను ఉద్దేశించి అజయ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మహోన్నత వ్యక్తి. ఆయన చనిపోయిన తర్వాత నేనే పదిరోజులు బాధపడ్డ.. మాగంటి గోపినాథ్ చనిపోయి భార్య సునీత ఏడు స్తుంటే సానుభూతి చూపించకపోగా ఓట్ల కోసం కావాలని ఏడిపిస్తున్నారు అని మంత్రులు సైతం మాట్లాడటం సిగ్గు చేటు అని పువ్వాడ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నీచపు ఆలోచనలు చేస్తూ గెలవాలని కుట్రలు చేస్తుందని అన్నారు. గోపినాథ్ పిల్లలు తండ్రి పోయి పుట్టెడు బాధలో ఉండి తల్లి కోసం ప్రచారం చేస్తుంటే వారి మీద కేసులు పెట్టి భయందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. ఎన్నికుట్రలు కుతంత్రాలు చేసిన మాగంటి సునీత గోపినాథ్ గెలుపు ఖాయమని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సునీత గోపినాథ్ గెలిపించి కేసీఆర్ కి గిఫ్ట్ గా ఇస్తామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి ఎస్సై సంతోష్



**పాలేరు,అక్టోబర్25(నినాదం):** పోలీస్ అమరవీరుల వారోత్స వాల సందర్భంగా ఈ నెల 31న నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పిలుపు నిచ్చారు. రోడ్డు ప్రమాద బాధితులు, తలసేమియా,సికిల్ సెల్, డెంగ్యూవంటి వ్యాధులతో బాధపడు తున్న రోగు లకురక్తం,అత్యవస రముతుందని ఆయన పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు తక్కువగా ఉండడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి బాధితు లకు మన రక్తదానం ప్రాణదానం అవుతుంది" అని ఎస్సై సంతోష్ అన్నారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ప్రజ లు,యువతీయువకులుపెద్దసంఖ్యలో పాల్గొని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన కోరారు.

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25 (నినాదం) :** మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొని, జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాల రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ యంత్రాంగాల బాధ్యత అని భావించకుండా సమాజంలోని వివిధ వర్గాల వారందరూ మాదకద్రవ్యాల నిరోధానికి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వాటితో ముడిపడిన కార్యకలాపాలను గమనిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు కాల్ చేసి కూడా సమాచారం తెలుపవచ్చని సూచించారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్ర వ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో పని చేయాలన్నారు. మాదకద్ర వ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, అవి సమర్థవంతంగా పని చేసేలా చూడాలన్నారు. గర్భిణీలు కల్తీ కల్లు సేవించకుండా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామూహిక ప్రతిజ్ఞ కోసం రూపొందించిన క్యూ.ఆర్ కోడ్ ను లాంచ్ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా మాస్ ప్రతిజ్ఞ ఆన్లైన్ లో చేయడానికి https://nmba.dosje.gov.in/content/take-a-pledge?typeRe-pledge లింక్ లేదా QR కోడ్ ద్వారా స్కాన్ చేసి వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్ పొందాలని కలెక్టర్ సూచించారు.

# ప్రతి పిల్లవాడు చదవగలగాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**27 నుంచి 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్' కార్యక్రమం ప్రారంభం**



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 25:(నినాదం): జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లవాడు చదవగలగాలి అన్న ఉద్దేశంతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అక్టోబర్ 27 సోమవారం నుంచి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, కార్యక్రమం అమలుపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు పిల్లలందరికీ పఠనా భ్యాసం తప్పనిసరి. చదువు ప్రతిపిల్లవాడిహక్కువారి అలవాటు కావాలి అన్నారు. ఈకార్యక్రమం అంగ్లభాష ఫొనెటిక్స్ పద్ధతిపై ఆధారపడి రూపొందించబడింది. ప్రతి అక్షరం చేసే శబ్దం పిల్లలకు స్పష్టంగా తెలిసేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. చిన్న పదాలతో ప్రారంభించి, మెల్లగా వాక్యాల వరకు చదివే సామర్థ్యం పెంపు ప్రధాన లక్ష్యం అని అన్నారు.ప్రతిరోజూ టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, స్టోరీ రీడింగ్ వంటి భాగాలతో పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు. పిల్లలకు నేర్పిన పదాలను ఆధారంగా కథలు చదివించే విధానం మెటీరియల్లో అందుబాటులో ఉందని చెప్పారు. నెలరోజులపాటు క్రమశిక్షణతో ఈ కార్యక్రమం అమలు చేస్తే ప్రతి పిల్లవాడిలో పఠన సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఖమ్మంజిల్లాలో ఉన్న అద్భుతమైన ఉపాధ్యాయులు ఈ లక్ష్యాన్ని ఖచ్చితంగా సాధిస్తారని కలెక్టర్ అన్నారు ప్రతి బుధవారం విద్యార్థుల రీడింగ్ స్థాయిని (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) యాప్‌లో అప్‌డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. తప్పుడు రిపోర్టులు ఇవ్వకుండా నిజమైన డేటా ద్వారా పురోగతిని అంచనా వేయాలని అన్నారు.చిన్న చేతులు పెద్ద కలలను సాకారం చేయాలి. పుస్తకం పిల్లల చేతిలో ఉంటేనే భవిష్యత్తు బలపడుతుంది అంటూ కలెక్టర్ ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.ఈ వీడియో సమావేశం లో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జైతాపూర్‌లో ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

**ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్.టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారితో గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్ధిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని, అన్నివిధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు అన్ని సదుపాయాలతో కూడిన సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు అందిస్తోందని అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నామని, ఐ.కె.పి, మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నారని గుర్తు చేశారు. ఈ తోడ్పాటును అందిపుచ్చుకుని తన నియోజకవర్గంలోని జైతాపూర్ గ్రామంలో పది మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకున్నారని, మరో 60 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం కావడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని హర్షం వెలిబుచ్చారు. కాగా, గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి విద్యుత్ వసతి, మహిళా శక్తి భవనాలకు టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, హౌసింగ్ పీడీ పవన్ కుమార్, ఎంపీడీఓ శంకర్ నాయక్, తహసీల్దార్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు కూనంనేని అభినందనలు..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ సెలక్షన్ ట్రైల్స్ నందు వివిధ విభాగల్లో గెలుపొందిన క్రీడాకారులకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలిపారు. భద్రాద్రి జిల్లా అన్ని క్రీడలకు పుట్టినిల్లు. సైక్లింగ్‌లో కూడా జిల్లాకి మంచి పేరు తేవాలని, ఇది మొదటి అడుగు అని ఇదే విదంగా భద్రాద్రి జిల్లా పేరుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులను కోరారు. క్రీడాకారులకి ఎలాంటి సమస్యలు వున్నా, క్రీడలకు సంబందించిన ఎలాంటి అవసరం వున్నా సరే ముందు ఉండి ఆ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి భద్రాద్రి డిస్ట్రిక్ట్ సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ వి. వి. జి. కృష్ణ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్య, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యూగేందర్ రెడ్డి, ఈసీ మెంబర్ వైవీ రావు,, పి. వి. వి. సత్యనారాయణ సీనియర్ సైక్లింగ్ కోచ్,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మోరే భాస్కర్ జయంతి.. ప్యాడ్లు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25(నినాదం)** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ గ్రంథాలయ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ స్టేట్ సెక్రెటరీ మోరె భాస్కర రావు 51వ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రామవరం ప్రాంత పెద్దల సమక్షంలో రామవరంలోని గవర్నమెంట్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మోరె భాస్కర్ రావు సేవలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయ సాధనకై యువత ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో వారి సతీమణి మోరె పార్వతి, కుమారుడు మోరే చాణిక్య, తమ్ముడు మోరె రమేష్ కుమార్, మరదలు మాజీ కౌన్సిలర్ మోరె రూప, మేనల్లుడు కంటాత్మకురి శివ ప్రసాద్, శిష్యుడు బత్తిని రాజశేఖర్, మిత్రులు కోలా ఎల్లయ్య, టంగుటూరి శివకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప విషయం

**అయ్యప్ప స్వాములకు అన్నదానం. చేయడం దేవుడిచ్చిన వరం: మూలగుండ్ల లక్ష్మి**







**ఖమ్మం,అక్టోబర్ 25(నినాదం):** అయ్యప్ప స్వాములకు మూలగుండ్లవారి చేత ఘనంగా అన్నదానం నిర్వహించారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4 డివిజన్ అయిన యుపిహెచ్ కాలనీలో ఉన్న స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్గస్తులైన మూల గుండ్ల రమేష్ జ్ఞాపకార్థం ఈ అన్నదానంని వారి సతీమణి లక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చేయటం గొప్ప విషయమని అన్నారు. కార్తీక మాసంలో వందలాది మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం నాదౌర అందించడం శ్రీ వెంకటేశ్వర స్వామి ఇచ్చిన వరం గా భావిస్తానని అన్నారు. ఆమెవెంట బిరెడ్డి రమేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోద్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25 (నినాదం) :** ఇటీవల విధి నిర్వహణలో వీర మరణం పొందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈసంద ర్భంగా ఆయన ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆకుటుంబానికి రావాల్సిన ఉద్యోగ విషయమై కలెక్టర్, సీపీతో మాట్లాడారు. అనంతరం ఆ కుటుంబానికి మెరుగైన వైద్యం అందేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు సూపరింటెండెంట్ తో మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడులు చేస్తూ పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఆయనతోపాటు నుడా చైర్మన్ కేశ వేణు,నగేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్రాస్ కంట్రీలో ప్రియదర్శిని విద్యార్థి సత్తా..

**అభినందించిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబరు25 (నినాదం):** కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్‌కంట్రీ) పోటీలో 10 కిలోమీటర్లు విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా అఖిల్ను కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు తమ కళాశాల నుండి మాలోత్ అఖిల్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశీమల్ల రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా, ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్‌గా భారత్ కిషన్ నాయక్



**ఖమ్మం, అక్టోబర్ 25(నినాదం):** తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని , అన్ని జిల్లాల అనుబంధ విభాగాల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ నూతనంగా నియమితులైన బాధ్యులు సంస్థ ఆశయాలు, లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో సేవా దృక్పథంతో పనిచేయాలని ఆమె సూచించారు. నూతన నియామకాలు 2025 అక్టోబర్ 24వ తేదీ శుక్రవారం నుండి అమల్లోకి వస్తాయని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. ఈ సందర్భంగా ఖమ్మంనగరవాసి బానోత్‌కిషన్ నాయక్‌ని, తెలంగాణ ఆర్డినేటర్‌గా నియ మిస్తూ, నియామక పత్రం అందజేసారు. కొత్త బాధ్య లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ కార్యకలా పాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తనను తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్‌కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు, ధన్యవాదాలు తెలియజేస్తూ, తనకు ఇంత పెద్దబాధ్యత అప్ప చెప్పినందుకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు తీర్చుటలో ముందుంటానని, సభాముఖంగా తెలియజేసారు .

# జంక్ ఫుడ్‌కు దూరం...'సర్వజ్ఞ'లో పోషకాహార దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 25 (నినాదం):** ఖమ్మం వీడీఓస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో శనివారం ఘనంగా పోషకాహార దినోత్సవం జరి గింది. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం, పోషకవిలువల ప్రాధాన్యత తెలియజేయడం ముఖ్యఉద్దేశ్యంగా కార్యక్రమం జరిగింది. వీడియో ప్రదర్శనలు, పండ్లు, కూరగాయలు,ఇతర పోషకాహార పదా ర్థాల ప్రదర్శనలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరిదృష్టిని ఆకర్షిం చారు. కార్యక్రమంలోపాఠశాలచైర్మన్ ఆర్.వి.నాగేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మంచి పోషకాహారం శరీరానికి ఇంధనం లాంటిదని, జంక్ ఫుడ్‌ను దూరంగా ఉంచితే ఆరోగ్యం, తెలివి తేటలు పెరుగుతాయని, పిల్లలకు సమతుల్య ఆహారం మాత్రమే బలాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కసాన్ కిసాన్ ద్వారా మద్దతు ధర పొందవచ్చు

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**



**ఖమ్మం, అక్టోబర్ 25(నినాదం):** పత్తి రైతులు కపాస్ కిసాన్ ద్వారా పత్తి పంటకు మద్దతు ధర పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య సూచించారు. ఈరోజు రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో యూరియా పంపిణీ పరిశీలించి రైతులతో మాట్లాడటం జరిగింది. పత్తి సాగు చేసింది రైతులు మద్దతు ధర కొరకు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా పత్తిని సిసిఐ సెంటర్లో అమ్ముకోవడం చేసుకోవచ్చు అని రైతులకు సూచించడం జరిగింది అదేవిధంగా మోతాదుకు మించి నత్రజని ఎరువులను వాడితే ప్రయో జనం లేకపోగా పంటలు చీడపీడల బారిన పడి దిగుబడులు తగ్గిపోయే అవకాశం ఉందని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా విత్తనం మొక్కజొన్న సాగు చేసేటటు వంటి రైతులు తప్పనిసరిగా విత్తనాల కంపెనీ తోటి అగ్రిమెంట్ కుదుర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి అన్యాయం జరగకుండా ఉంటుందని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, చిమ్మపూడి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు





**ఖమ్మం, అక్టోబర్ 25(నినాదం):** ఖమ్మం నగరంలో నాగుల చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం వివిధ ప్రాంతాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగులమ్మ దేవాలయాల్లో, పుట్టలు ఉన్న ప్రదేశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలలో పాలు పోసి అనంతరం పూలు పండ్లు సమర్పించి ధూప దీప నైవేద్యాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో అర్పించారు. దేవాలయాల్లో ఉన్న జంటనాగులకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నైవేద్యంగా సమర్పించిన ప్రసాదాలను భక్తులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన

**గుండాల సీఐ రవీందర్ ఎస్సై సైదా రఫూఫ్**



**గుండాల, అక్టోబర్ 25 (నినాదం):** జిల్లా పోలీసులు చేపట్టిన చైత న్యం-డ్రగ్స్‌పైయుద్ధంకార్యక్రమాలలో భాగంగా గుండాల గవర్న మెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్య క్రమంలో సీఐ లోడిగ రవీందర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పిలుపుమేరకు నవంబర్ 15వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైత న్యం-డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా శనివారం గుండాల పోలీసుల ఆధ్వర్యంలో గుండాల ప్రభుత్వ జూని యర్ కళాశాల నందు విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ప్రభుత్వ నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా యువతకు అవగాహన కల్పించడంలో భాగంగానే ఈ కార్య క్రమం నిర్వహించడం జరిగిందని గుండాల సిఐ రవీందర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతికార్యక్రమానికి సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమా చారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.

ఎవరైనా నిషేధిత గంజాయిని అక్ర మంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ, సేవిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడియాక్టులను కూడా నమోదుచేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో గుండాల ఎస్సై సైదా రఫూఫ్, కాలేజ్ ప్రిన్సిపాల్ యమ్ కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై టౌన్‌ప్లానింగ్ అధికారుల కొరడా...

**నగరంలో పలు కట్టడాలు కూల్చివేత**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం):** కొత్తగూడెం నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలతో పాటు రోడ్డు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కొత్తగూడెం నగర టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ ఈ చర్యలు చేపట్టారు. నగరంలోని గణేష్ టెంపుల్, రైతు బజార్, కూలీలైన్ తదితర ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమించిన పలు షాపులను తొలగించారు. అంతే కాకుండా డ్రైనేజీ ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడను సైతం జేసిబీతో అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా టిపిఓ నవీన్ మాట్లాడుతూ.. నగరంలో ప్రజలకు ఇబ్బందులు కలిగేలా నిర్మాణాలు చేపట్టినా, రోడ్డు ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు సత్తుపల్లిలో " మెగా జాబ్ మేళా "

**ఏర్పాట్లు పరిశీలించిన డైరెక్టర్ ( పి అండ్ పి ), ఏరియా జీఎం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం):** నేడు రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సింగరేణి వారి సహకారంతో ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి" మెగా జాబ్ మేళా " నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కే వెంకటేశ్వర్లు, డాక్టర్ మట్టా దయానంద్ స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలియజేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజుతో పాటు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కే వెంకటేశ్వర్లు,ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్‌రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. వీ.నరసింహారావు, జివిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన

### హైదరాబాద్ చేరుకున్న ఎపి సిఎం

**హైదరాబాద్, అక్టోబర్25(నినాదం):** దుబాయ్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు.. పెట్టుబడులే లక్ష్యంగా మూడు రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో.. 25 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు.. గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులతోనూ సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ఉన్న వనరులు.. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు.. ఇలా అన్ని వివరించారు సీఎం చంద్రబాబు.. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సిఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనేందుకు రావాల్సిందిగా అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు.. దుబాయ్‌లో తెలుగు ప్రజలతో నిర్వహించిన డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కీలక వ్యాఖ్యలు చేవారు.. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్థన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 30 ఏళ్లుగా దుబాయ్ వస్తున్నా కానీ, ఈ సారి దుబాయ్ లో తెలుగు ప్రజలు చూపిస్తున్న ఉత్సాహం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు.. మొన్న ఎన్నికల్లో కూటమి గెలవాలని, సొంత డబ్బులతో రాష్ట్రానికి వచ్చి ఓట్లు వేసి, కూటమికి ఘన విజయం అందించారు. మీరు మా పైన చూపించిన నమ్మకాన్ని జీవితంలో మర్చిపోలేను అన్నారు చంద్రబాబు.. గల్ఫ్ లో ఉన్న తెలుగు వారు మొత్తం ఇక్కడే ఉన్నట్టు ఉంది.. నాడు మిమ్మల్ని గ్లోబల్ సిటిజెన్స్ గా ఉండాలని కోరుకున్నా.. మీరు గ్లోబల్ లీడర్స్ గా మారుతున్నారు అంటే, సంతోషంగా ఉందన్నారు.. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు విశాఖకు గూగుల్.. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరించిన విషయం విదితమే..



### కర్నూలు ఘటనలో బైకర్ స్నేహితుడి విచారణ

**కర్నూలు, అక్టోబర్25(నినాదం):** కర్నూలు బస్సు ప్రమాదంపై పోలీసులు వేగంగా దర్యాప్తు చేస్తున్నారు. శివశంకర్ స్నేహితుడిని వారు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం వేకువజామున స్నేహితుడు ఎర్రిస్వామితో కలిసి శివశంకర్ ద్విచక్ర వాహనంపై డోన్‌కు బయలుదేరాడు. వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో వారిద్దరు ఎగిరిపడ్డారు. ఘటనాస్థలిలోనే శివశంకర్ మృతి చెందగా.. ఎర్రిస్వామికి గాయాలయ్యాయి. దీంతో ఎర్రిస్వామి ఘటనాస్థలి నుంచి వెళ్లిపోయాడు. ప్రమాద ఘటనపై అతడిని పోలీసులు విచారిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. శివశంకర్ ప్రయాణిస్తున్న బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

## కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్టీఏ

### ప్రైవేట్ బస్సుల్లో విస్తృత తనిఖీలు

### లక్షల్లో జరిమానాలు విధింపు



**అమరావతి, అక్టోబర్25(నినాదం):** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు వించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు, ÷ర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి.. ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. ఇప్పటికే విజయవాడ నుంచి బెంగళూరు, హైదరాబాద్ వైపు వెళ్లే పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి పలు ట్రావెల్స్ సంస్థలు..

## కర్నూలు బస్సు ప్రమాద ఘటన

### వైరల్‌గా మారిన బైకర్ సిసి టీవి ఫుటేజ్



**కర్నూలు, అక్టోబర్25(నినాదం):** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో బైకర్ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. బైక్‌ను బస్సు ఢీకొనడం.. కొంత దూరం అలాగే లాక్కెళ్లడంతో.. బైక్‌లో మంటలు.. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ బస్సు ప్రమాద ఘటనలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఇప్పటికే ప్రమాదానికి గురైన బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను అరెస్ట్ చేశారు.. ఫేక్ సర్టిఫికెట్లతో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్టు గుర్తించారు.. మరోవైపు.. ఇప్పుడు బైకర్ శివశంకర్ వీడియో వైరల్ అవుతోంది.. ఈ ప్రమాదానికి ముందు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లోకి బైక్‌పై శివశంకర్ వెళ్లిన వీడియో వైరల్‌గా మారింది.. పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు శివశంకర్.. అతడితోపాటు మరో యువకుడు బైక్ వెనకాల ఉన్నాడు.. అయితే, తిరిగి పెట్రోల్ బంక్ నుంచి వెళ్లిపోతున్న సమయంలో మాత్రం శివశంకర్ ఒకడే బైక్‌పై ఉన్నాడు. అంతేకాదు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా దృశ్యాలను చూస్తే అర్థమవుతోంది.. పెట్రోల్ బంక్ నుంచి బైక్‌పై వెళ్తోన్న సమయంలో.. బైక్‌పై ఉన్న శివశంకర్ తూలినట్టు.. ఆ బైక్ కూడా స్కిడ్ అయినట్టు కనిపిస్తోంది.. ఆ తర్వాత బైక్ హైవే మీదకు రావడం.. ఆ తర్వాత ప్రమాదానికి కారణమైనట్టుగా భావిస్తున్నారు.. ఈ ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవదహనం కాగా.. శివశంకర్ కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే..

### గంజాయి రవాణా చేస్తున్న తమిళవాసుల అరెస్ట్

**అనకాపల్లి, అక్టోబర్25(నినాదం):** గంజాయి అరికట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.కొత్త మార్గాల్లో రవాణా చేస్తూనే ఉన్నారు. కొత్త ఎత్తులు వేస్తూనే ఉన్నారు. తాజాగా ప్యాకెట్ల రూపంలో గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులను అనకాపల్లి పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అనకాపల్లిలోని ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి 10 కేజీల గంజాయిని కొనుగోలు చేసిన నిందితులు.. బ్యాగులో పెట్టుకొని రవాణా చేస్తుండగా పోలీసులు తనిఖీల్లో పట్టుబడ్డారు. ఇద్దరు నిందితులు శంకర్, అరవింద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారి వద్ద నుంచి పది కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. గంజాయి రవాణా చేసినా, అమ్మిన ఆకఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

### ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు

### బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..

### అంతలోనే ప్రమాదం

### వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, అక్టోబర్25(నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

### రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం

### తెలంగాణలోని ప్రాంతాలకు కూడా వర్షప్రభావం

### తీవ్ర తుపాన్‌గా మారే ప్రమాదం



**అమరావతి, అక్టోబర్25(నినాదం):** ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర – వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం – కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. 26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం–తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణ లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

### వైకాపా అక్రమాలను బయటకు తీస్తున్నాం

### స్థానిక ఎన్నికలు అజెండగా కృష్ణా నేతల భేటీ

### మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరిక



**విజయవాడ, అక్టోబర్25(నినాదం):** వైకాపా పాలనలో జరిగిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జగన్ మోహన్‌రెడ్డికి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖలో గూగుల్ ఏర్పాటును కూడా తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారు పాలన చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగింది. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలనీ కూటమి నేతలు నిర్ణయించారు. ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు చెప్పారు. జగన్‌కు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని.. పనికి రాని బ్రాండ్‌లు అమ్మిన ఘనత జగన్ దే అంటూ దుయ్యబట్టారు. ఏపీ సురక్ష యాప్‌ను ఇప్పటి వరకు రెండున్నర లక్షల మంది వాడుతున్నారని తెలిపారు. ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. తిరువూరు ఘటనపై స్పందిస్తూ.. కుటుంబంలో చిన్నచిన్న గొడవలు రావడం సహజమన్నారు. అయినా ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చూస్తున్నారని తెలిపారు. ఈరోజు జిల్లా అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నిన్న కర్నూలులో జరిగిన బస్సు దుర్ఘటన చాలా దురదృష్టకరమని మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### అంబులెన్సుల నిర్వహణ కూడా

## సొంతవారికేనా

### విడుదల రజని

**అమరావతి, అక్టోబర్25(నినాదం):** 108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌ల బాధ్యత అప్పగిస్తారా అంటూ ఎక్స్ వేదికగా విడుదల రజిని నిలదీశారు. 108, 104లను కూడా టీడీపీ నేతలు ఆదాయ వనరుగా మార్చుకోవటం దారుణమన్నారు. తమ సంపదను పెంచుకోవటానికి ఆంధ్రుల లైఫ్ లైన్ లాంటి 108, 104లను వాడుకుంటున్నారంటూ విడుదల రజిని దుయ్యబట్టారు. 'వైఎస్సార్‌సీపీ హయాంలో ఆ అంబులెన్సుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాం. కానీ టీడీపీ ప్రభుత్వం వాటిని తమ సంపాదన కోసం వాడుకుంటోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో అనేక కొత్త అంబులెన్సులను తెచ్చాం. సాంకేతికంగా కూడా వాటిని మరింత అభివృద్ధి చేసి 24ꟷ7 అందుబాటులో ఉంచాం. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం. ఆ అంబులెన్సుల ద్వారా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలకు అత్యవసర పరిస్థితుల సమయంలో ప్రాణాలు కాపాడటానికి వీలయింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ అంబులెన్సుల కాంట్రాక్టును భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు.

### తిరుమలలో ఎడతెరిపిలేకుండా వర్షం

**తిరుపతి, అక్టోబర్25(నినాదం):** అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో వారం రోజులుగా ఎడతెరిపి ఇవ్వకుండా కురుస్తున్న వర్షాలతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు.. జలాశయాలలో బారీగా నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే గోగర్భం డ్యామ్ నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తేశారు. ముంపు ముప్పు దృష్ట్యా.. లోతట్టు ప్రాంతాల గ్రామాలను అప్రమత్తం చేశారు. ఇదిలావుంటే తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి దర్శనానికి 20 కంపార్టుమెంట్లో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 12 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. నిన్న(శుక్రవారం) శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 71,110గా ఉంది. తలనీలాలు సమర్పించిన భక్తులు 25,695 మంది. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.89 కోట్లు. ఆగ్నేయ బంగాళాఖాతంలో రేపు తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే.. ప్రకాశం, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన కూటమి

### గాడి తప్పిన చంద్రబాబు ప్రభుత్వం

### జేబులు నింపుకునే పనిలో మంత్రులు

### వైకాపా అధికార ప్రతినిధి

### జూపూడి ప్రభాకరరావు



**అమరావతి, అక్టోబర్25(నినాదం):** సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు బాటలోనే మంత్రులు పయనిస్తున్నారని, ప్రజల గురించి ఆలోచించడం మానేసి తమ జేబులు నింపుకునే కార్యక్రమంలో వారు బిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు శాంతిభద్రతలు నిర్వీర్యమయ్యాయి.. మరో వైపు ప్రజారోగ్యం పడకేసింది, ఇంకోవైపు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు కుదేలవుతున్నారని, అయినా కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా అనిపించడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రభుత్వం అనేది కుప్పకూలి పోయింది. మోస్ట్ సీనియర్ అంటూ డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు అత్యంత దారుణమైన, దుర్మార్గ పాలన సాగిస్తున్నాడు. సమకాలీన రాజకీయాల్లో ఇంతటి దరిద్రమైన పరిపాలనను ప్రజలెవ్వరూ చూసి ఉండరు. ఈ ప్రభుత్వంలో జనానికి జ్వరాలు వస్తే నేనేం చేయాలని ఒక మంత్రి అంటారు, లా అండర్ ఆర్డర్ లేదంటే.. మరొక మంత్రి నేనేమైనా లాఠీ పట్టుకోవాలా? తుపాకీ పట్టుకోవాలా? అని మండిపడతారు. అన్ని సమస్యలూ మా శాఖలోనే వచ్చేశాయి, మేమే చేయలేకపోతున్నామని మరొక మంత్రి అంటాడు. డబ్బుల్లేవు... మేం మెడికల్ కాలేజీలు ఎలా కట్టాలి? అని మరొక మంత్రి మాట్లాడతాడు. మంత్రులే ఇలా మాట్లాడితే ఇక ప్రజల సమస్యలను కింది స్థాయిలో పట్టించుకునే వారు ఎవరూ? ఎవరికైనా బాధ్యత అనేది ఉందా? మంత్రులు ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇవి వారి మాటలుగా మనం చూడాల్సిన అవసరంలేదు. ఆయా సందర్భాల్లో ముఖ్యమంత్రి ఇంటర్నెల్‌గా ఏం మాట్లాడుతున్నాడో? ఆ మాటలే వీరి నోటినుంచి కూడా వస్తున్నాయి. ఇలా వ్యవస్థలను చంద్రబాబు పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. ఒక వైపు పీహెచ్‌సీ డాక్టర్ల ఆందోళనతో గ్రామస్థాయిలో వైద్య సేవలు కుటుంపడ్డాయి. మరోవైపు ఆరోగ్య శ్రీ బకాయిలతో, నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలు నిలిపివేయడంతో పేదరోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షల మంది ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఇంకోవైపు ఆస్పత్రుల్లో దూదికి కూడా దిక్కు లేకుండా పోయింది. మరోవైపు విలేజ్ క్లినిక్స్‌ను నిర్వీర్యం చేశారు. ప్రజలకు అత్యంత అవసరమైన ఒక్క ఆరోగ్య రంగంలోనే ప్రస్తుతం ఇన్నిరకాల సమస్యలు ఉన్నాయి. వీటిని సత్వరం పరిష్కరించాల్సిన మంత్రి ఎదురుదాడి చేస్తున్నాడు. హేళనగా మాట్లాడుతున్నాడు. రాజకీయం చేస్తున్నాడు. కాని ప్రజలకు వైద్య సేవలను అందించడంలో మాత్రం శ్రద్ధచూడంలేదు. పౌరుల ప్రాణాలు రక్షించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? అలాంటి పనికిమాలిన ప్రభుత్వంగా మార్చిన ముఖ్యమంత్రిని, ఆయన మంత్రులను ఏమంటారని ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరు చెప్పి? పొలిటికల్ గవర్నెన్స్ పేరు చెప్పి, వీధికో రౌడిని, అరాచకవాదిని తయారు చేశారు. మొన్న తునిలో ఘటన చూసినా.. మరో చోట చూసినా.. దీనికి కారణం ఈ రెడ్ బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్సే. ఇందులో ఎవరో ఒకర్ని పట్టుకుని, లేపేసి, ఖబడ్దార్ అంటూ ప్రచారంచేసుకుని, చేతులు దులుపుకుంటున్నారు. మరి మిగతా వారి సంగతి ఏంటి? లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న పేకాట శిబిరాలు, సివిల్ పంచాయతీలపై డిప్యూటీ సీఎం నేరుగా డీజీపీకి కంప్లైంట్ చేశాడు. అంటే ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో దీనికి నిదర్శనం. పైగా ఈ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ తమ ప్రాంతంలో పేకాట సర్వసాధారణమే అంటూ సమర్థించుకోవడాన్ని ఏమనుకోవాలి? ఈ రాష్ట్రంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ షాపుల అభివృద్ధి తప్ప మరేమీ జరగలేదు. నేరుగా మీ ప్రభుత్వంలో ఉన్న ఒక డిప్యూటీ సీఎం పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి, వాటిని అడ్డుకోలేకపోతున్నారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేస్తే.. సీఎంగా చంద్రబాబు తల ఎక్కడపెట్టుకోవాలన్నారు. మరోవైపు తిరువూరులో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏకంగా ఎంపీ కేశినేని చిన్ని అక్రమంగా మైనింగ్ చేస్తున్నాడని, ఇసుక ఎత్తుకు పోతున్నారని, డబ్బులు పంచి కౌన్సిలర్లను కొనుగోలు చేశారని ఏకంగా పెద్ద అవినీతి బాగోతం బయటపెట్టారు. తన అసెంబ్లీ సీటు కోసం కోట్ల రూపాయలు ఇచ్చానంటూ సాక్ష్యాలు చూపించాడు. ఇంత బాగోతం బయటపెట్టినా? ప్రభుత్వం ఏమీ జరగనట్టు ఉందన్నారు. ÷ూష్ట్ర ముఖ్యమంత్రి విమాన మెక్కి దుబాయ్ పోతారు. మరొక షాడో సీఎం నారా లోకష్ విమానమెక్కి సూటు, బూటు వేసుకుని ఆస్ట్రేలియాలో తిరుగుతాడు. ఇంకొకరు డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఎక్కడున్నాడో తెలియదు. భారీ వర్షాల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్ చివరది దశకు వచ్చిన వరి దెబ్బతింది. పత్తిరైతులు నిండా మునిగారు. ఉల్లిరైతులు ఏడుస్తున్నారు. ఇలా ప్రతి చోటా ఇవే ఇబ్బందులు. రబీ సీజన్‌కు విత్తన సరఫరాపై ఇప్పటివరకూ ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు ప్రతివారం అల్పపీడనమో, వాయుగుండమో వస్తోంది, ఇంకోవైపు తుపాను రాబోతోంది. ఇలాంటి అత్యంత ముఖ్యమైన అంశాల్లో ప్రభుత్వం ఏంచేస్తోంది? అసలు వ్యవసాయశాఖ మంత్రి పనిచేస్తున్నారా? అని నిలదీసారు. చంద్రబాబు తానేదో పెద్ద విజనరీనంటూ, రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తానని చెప్పుకుంటూ గతంలో మేం అమలు చేసిన అన్ని విధానాలన్నింటినీ ఆపేశారు. ఉచిత పంటల బీమా రద్దుచేశారు. ఆర్బీకేలు నిర్వీర్యం చేశారు. సున్నా వడ్డీ పంటరుణాలు నిలిపేశారు. ఆయన కొత్తగా ఏమీ చేయడం లేదు సరికదా? సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా రైతుల గొంతు కోశారు. వందలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కర్నూలు బస్సు దగ్ధం ఘటనకు కారణమైన బైక్ ను నడిపిన యువకుడు ప్రమాదానికి ముందు ఆ ప్రాంతంలోని బెల్ట్ షాప్‌లో అర్ధరాత్రి మద్యం సేవించి, బైక్ నడపడం వల్లే ఈ దుర్ఘటన జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అర్ధరాత్రి వరకు బెల్ట్‌షాప్‌ల్లో మద్యం విక్రయాలు జరుపుతుండటం వల్ల నేడు ఒక భయంకరమైన ప్రమాదానికి కారణమైందనే ప్రశ్నలకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని జూపూడి అన్నారు.

బీహార్‌లో వేడెక్కుతున్న
# రాజకీయం !

ఎడిటోరియల్

బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొం టున్న ఇండియా బ్లాక్ మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వం లోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపుతోం ది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏమేరకు ప్రభా వం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈరెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయిం చిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అంది వచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామం టున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరి స్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజ నాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబు తున్నదాంట్లో నిజం కనిపిం చదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మి నట్ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్ధంగా ఉంది. ఈఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయ మని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగ డలు పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కా ణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృ త్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజె పికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుం భకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకు తున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నిక లకు వెళు తోందని అంటూనే, ఈ సారి నితీష్ సీఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నా యి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆలక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

# హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం


**దీనిపై ఇక నిత్యం పోరాడుతూనే ఉంటాం**
**అవినీతిలో మునిగితేలుతున్న మంత్రులు**
**మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,అక్టోబర్25(నినాదం):** ఇందిరమ్మరాజ్యంలో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. ఓపని టెండర్‌కు సంబం ధించి మంత్రుల మధ్య వివాదం తలెత్తితే సీఎం ఇద్దరినీ కూర్చో బెట్టి వాటాలు పంచారని ధ్వజమెత్తారు. డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని గన్ పెట్టి బెదిరించారని, ఇందులో సీఎం పాత్ర ఉందని మంత్రి కూతురే ఆరో పించారన్నారు. ముఖ్యమంత్రి, సీఎం పేషీ మీద వచ్చిన ఆరో పణలు ప్రజ లకు తెలుసునని చెప్పారు. తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యేలు కాలేరు వెంక టేష్, డాక్టర్ కే. సంజయ్, పార్టీ నేతలు ఆయాచితం శ్రీధర్, కే. కిషోర్ గౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం సీసాల హోలో గ్రాం కుంభకోణంలో సీఎం, మంత్రి మధ్య తలెత్తిన వివాదంలో అధికారిని బలి చేశారని మండిపడ్డారు. అవినీతి, ముడుపుల మీద మంత్రులు రోజూ కొట్లాడుకుంటున్నారని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యమంటే కుంభకోణాల నిలయం, అవినీతి మయంగా మారిందన్నారు. తెలంగాణలో రోడ్లకు మహర్దశ అని మంత్రులు అంటున్నారని, రూ.27వేల కోట్లతో రోడ్లు వేయబోతున్నామని మంత్రులు చెప్పారని, ఇందులో వేలకోట్ల కుంభ కోణం ఉందని ఆరోపించారు. హ్యామ్ కాదు.. అది ఒక పెద్ద స్కామ్ అని, రోడ్డు బాగుచేసే ముసుగులో దోపిడీకి రంగం సిద్ధమైందన్నారు. 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్(హ్యామ్) టెండర్లలో రూ.8వేల కోట్ల కుంభకోణం జరిగింది. హ్యామ్‌లో కిలోమీటర్‌కు 85శాతం అంచనా వ్యయం పెంచారు. రూ.9వేలకోట్లతో పూర్తయ్యే రోడ్లకు రూ.17వేలకోట్లకు టెండర్లు పిలి చారు. ఇందులో రూ.8వేల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం లూటీ చేస్తున్నది. సీఆర్ఎఫ్ కింద కిలోమీటర్‌కు రూ.కోటి 75 లక్షలు ఖర్చు అవుతుంది. హ్యామ్ కింద ఇచ్చిన టెండర్లలో కిలోమీటర్‌కు రూ.3కోట్ల 30 లక్షల వ్యయం అవుతుంది. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన రోడ్ల పనుల టెండర్ల జీవో, హ్యామ్ జీవో కేవలం పది రోజుల తేడాలో వచ్చాయి. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన జీవోలో కిలో మీటర్‌కు ఓ రేటు, హామ్ జీవోలో మరో రేటు ఎలా ఉంటుంది. హ్యామ్ రోడ్ల టెండర్లు దక్కించుకున్న వారికి 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ రూ.17 వేల కోట్ల మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎవరి జేబుల్లోకి వెళ్తాయో అందరికీ తెలుసు. హ్యామ్ కింద కిలోమీటర్ రోడ్డుకు మెయింటెనెన్సుకు మరో రూ.2.5 కోట్లు కేటాయిస్తున్నారు. అంటే కిలోమీటర్ రోడ్డుకు హామ్ కింద రూ.6 కోట్లు ఖర్చవుతుంది. హ్యామ్‌లో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం ప్రైవేటు సంస్థలు భరిస్తాయని అంటు న్నారు. ప్రైవేటు సంస్థలు బ్యాంకుల నుంచి తెచ్చే అప్పులకు ప్రభుత్వమే వడ్డీ కట్టాల్సి ఉంటుంది. మొత్తం మీద హ్యామ్ మోడల్ ప్రజల మీద పెనుభారం మోపేదిగా ఉంది. ఈ టెండర్లను తక్షణమే రద్దు చేయాలి. హ్యామ్ రోడ్లలో పాలుపంచుకుంటున్న ఇంజినీర్లు, అధికారులు, బడా కాంట్రాక్టర్లు ప్రభుత్వ దోపిడీలో భాగస్వా మ్యం కావద్దని మనవి. ఇందులో పెద్ద అవినీతి జరుగుతున్నందున కేంద్ర దర్యాప్తు సంస్థ లు తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రం నుంచి ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా హ్యామ్ టెండర్లపై సీబీఐ దర్యాప్తు చేయించాలి. దోచుకునే విషయంలోనే తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ అయ్యింది. ఢిల్లీకి మాటి మాటికీ సీఎం వెళ్లేది తన అవినీతి నుంచి కాపాడుకునేందుకే. పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వరు కానీ హ్యామ్ కింద మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎలా చేస్తారు?. హ్యామ్ రోడ్ల నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లకు హాని చేసే విధంగా ఉన్నాయ్. రూ.8 వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసే విధంగా ఉన్న హామ్ రోడ్ల టెండర్లపై ప్రతి వేదిక మీద మా గొంతు ఎత్తుతాం' అని చెప్పారు.

# ఈ దశాబ్దం మోదీదే

**సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు**
**ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాల అమలు**
**జాతీయవార్తా సంస్థ ఇంటర్వ్యూలో చంద్రబాబు**



**అమరావతి,అక్టోబర్25(నినాదం):** ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభి వర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. కేం ద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామా న్యుల సాధికారతే లక్ష్యంగా సంస్క రణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇం టర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశా రు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిహార్ సీఎంనీతీశ్ కుమార్, అధికార కూటమిఅభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజ యం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతు న్నారు. మరో నాలుగు సంవత్స రాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ (ఖఓ ఓనీటతి)దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీ వల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లా డారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్త లు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొ న్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖప ట్నంలో జరిగే సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానిం చారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఎలాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజి స్టిక్స్, రాజధాని నగరం అమరా వతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## స్వల్పంగా పెరిగిన బంగారం ధర



**హైదరాబాద్,అక్టోబర్25 (నినాదం):** ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయిల నుంచి క్రమంగా దిగి వస్తున్న బంగారం ధర శని వారం ట్రేడింగ్‌లో స్వల్పంగా పెరిగింది. దీపా వళి తర్వాత బంగారం ధర భారీగా తగ్గిన సంగతి తెలి సిందే. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడం తో దేశీయంగా కూడా పసిడి ధరలు క్రమంగా దిగివ చ్చాయి. అయితే శని వారం ట్రేడింగ్‌లో మాత్రం బంగారం స్వల్ప పెరుగులను నమోదు చేసింది. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 25, 620కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 125 రూపాయల మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1,15,150కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 115 రూపాయల మేర పెరుగుదల నమోదు చేసింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 15, 300కి చేరుకుంది.

# చేతబడి వల్లనే కొడుకు చనిపోయాడని కక్ష

**ఇంట్లోకి చొరబడి గొడ్డలి, కర్రలతో దాడి.. హత్య..**
**ఏ2 నిందితుడి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు..**
**పరారీలో మరో ముగ్గురు... ముమ్మర గాలింపు..**
**వివరాలు వెల్లడించిన డిఎస్పీ అబ్దుల్ రెహమాన్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25(నినాదం):** ప్రపంచీకరణ దిశగా దేశం దూసుకెళ్తుంటే నేటికీ మూఢనమ్మకాల జాడ్యం పల్లెలను వదిలిపెట్టడం లేదు. సాంకేతికత, టెక్నాలజీ జెట్ స్పీడ్ లో దూసుకెళ్తున్నా అనాగరిక భావాలు మాత్రం నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. చేతబడి చేయడం మూలంగానే తన కొడుకు చనిపోయాడన్న నెపంతో ఓ వృద్ధుడిని గొడ్డలితో నరికి, కర్రలతో దాడి చేసి హత్య చేసిన ఉదంతం అందుకు ఉదాహరణగా నిలుస్తోంది. ఇందుకు సంబంధించి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ వివరాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..

ఈ నెల 22న రాత్రి 11.00 గంటలకు చుంచుపల్లి మండలం మర్రిగూడెం గ్రామం పెనగడప పంచాయతీకి చెందిన పోడియం రాము కుమారుడు అనారోగ్య కారణాల వల్ల చనిపోయాడు. దానికి కారణం అదే గ్రామానికి చెందిన పద్దం నందయ్య(65) చేతబడి మంత్రాలు చేయడం వల్ల చనిపోయాడనే నెపంతో కక్ష కట్టి పోడియం రాముతో పాటు తాపర్ల వెంకటేష్, అనిల్, ఉంగయ్య అనే నిందితులు మృతుడి ఇంటి ఆవరణలోకి చొరబడి కర్రలతో, గొడ్డలితో కొట్టి పద్దం నందయ్య హత్య చేశారు. అనంతరం మృతుని శవాన్ని తీసుకొని వెళ్లి తెల్ల వాగులో పడేశారు. ఈ ఘటనపై పెద్దం గౌతమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరిలో రెండు ప్రధాన నిందితుడు అయిన తాపర్ల వెంకటేష్ ను కొత్తగూడెం డీఎస్పీ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఒక గొడ్డలి, మూడు కర్రలను స్వాధీనం చేసుకోని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు, దురాచారాలు సమాజానికి ఎంతో ప్రమాదకరమని, మారుతున్న కాలానుగుణంగా ప్రజల ఆలోచన శైలి మారాలని, సమాజంలో ఇలాంటి రుగ్మతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కాగా ఈ ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

# తెలంగాణ వాతా వరణం... మాదిరెడ్డి సులోచన రచనా నేపథ్యం

## మాదిరెడ్డి సులోచన జయంతి

**తెలుగునాట నవలల్ని విశేషంగా చదివింపచేసే ఆలవాటు చేసిన రచయితల్లో మాదిరెడ్డి సులోచన ఒకరు. ఆనాడు కాల్పనిక ప్రభావంతో రచనలు చేసిన వారిలో ఆమె ఒకరు. ఊహజనిత చిత్రణ కంటే వాస్తవిక జీవిత చిత్రణకు ప్రయత్నించారు. ప్రేమలు, పెళ్ళిళ్ళు కంటే కుటుంబ జీవితానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ కథా రచయిత్రి అవార్డులు పొందారు.**
**తెలంగాణ రచయిత్రుల సాహిత్య ప్రస్థానంలో మాదిరెడ్డి సులోచన ఒక మైలురాయి. ఆచార్య పాకాల యశోదారెడ్డి తరువాత తెలంగాణ పలుకుబడి, తెలంగాణ స్థానీయతను రచనల్లో చూపించిన రచయిత్రి మాదిరెడ్డి.**



మారుతున్న కాలంలో మారని విలువలను తెలియ జెప్పడంతో పాటు స్త్రీలను చైతన్య వంతులను చేసే ధ్యేయంతో నవలా యజ్ఞం సాగించిన రచయిత్రి మాదిరెడ్డి సులోచన. సమాజం విధించే కుహనా కట్టుబాట్లు, ఆచారాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని, జీవితాలను తీర్చిదిద్దుకున్న పాత్రలు మాదిరెడ్డి నవలల్లో కనిపిస్తాయి. అలాగే, మార్పులకు లోనవుతున్న ఆర్థిక విధానాలతో ప్రభావితమైన సామాజిక విలువలు, ఆ క్రమంలో విపరీత మైన సంఘర్షణలకు లోనైన స్త్రీల జీవితాలకు కూడా సులోచన నవలలు అద్దం పడతాయి. సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఎన్ని తరాలు మారినా, మారని మానవ నైజాలు, ప్రవృతులూ, ప్రేమ , ద్వేషం, స్వార్థం లాంటివి మాదిరెడ్డి సులోచన నవలలో స్పష్టంగా కనిపిస్తాయి. అర్ధ శతాబ్ది క్రితం, తెలంగాణ వాతవరణం, మానవ సంబంధాలూ కలిపి చక్కనైన కుటుంబ కథా నవలలను వ్రాశారు. ఆమె నవలలలో ఎక్కువగా మధ్య తరగతి కుటుంబాలలలో ఎదురయ్యే సమస్యలు కనిపిస్తూ వుంటాయి. మన చుట్టూ వుండే వాతావరణం ప్రతిబింబిస్తూ వుంటుంది. ఆ నవల చదువుతూ వుంటే ఇది ఎక్కడో మనమధ్యే జరిగిందే అన్నట్లు అనుభూతిని కలిగిస్తుంది. మాదిరెడ్డి సులోచన (26.10.1935 – 16.2.1983) మహబూబ్ నగర్ జిల్లా శంషాబాద్ లో 1935 అక్టోబర్ 26న ఒక భూస్వామ్య కుటుంబంలో మామిడి రామకృష్ణారెడ్డి, మాణిక్యమ్మ దంపతులకు జన్మించారు. ఆ రోజుల్లో దొరలు, దేశముఖ్ ల ఇళ్ళల్లోని ఆడపిల్లలు ఘోషా పాటించడం వల్ల సులోచన ప్రాథమిక విద్యను ఇంట్లోనే పూర్తి చేసుకున్నారు. కొంతకాలం ఆర్య సమాజ్ గురుకుల పాఠశాల, బేగం పేటలో చదువుకుని మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి కళాశాల, నారాయణ గూడలో బి.ఎస్సి డిగ్రీ చదివారు. భువనగిరి, నల్గొండ జిల్లా వాస్తవ్యులైన మాదిరెడ్డి రామచంద్రారెడ్డితో 1952లో వివాహం జరిగింది. వివాహం తర్వాత భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించారు. అలా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బి.యిడి ఎం.ఎ., ఎం.యి.డి పూర్తి చేశారు. తర్వాత మాదిరెడ్డి సులోచన ఉపాధ్యాయవృత్తిలో చేరి 1971 వరకు సుమారు పది సంవత్సరాలు కెమిస్ట్రీ ఉపాధ్యాయినిగా సెయింట్ జాన్స్ హైస్కూలులో పనిచేశారు. బోధనను తన వృత్తిగానే కాక ప్రవృత్తిగా కూడా మలచుకున్న ఉత్తమ పాటు ఇథియోపియా, జాంబియా దేశాలకు వెళ్ళి అక్కడ కూడా కొంతకాలం ఉపాధ్యాయినిగా పనిచేశారు.
1965 లో ' జీవనయాత్ర ' పేరుతో ప్రారంభమైన ఆమె నవలా ప్రస్థానం తరంగాలు , కలహంస, అంద గాడు, అపురూప , నాగ మల్లికలు, సంధ్య, శిక్ష, పూల మనసులు, మిస్టర్ సంపత్ ఎం.ఎ, లాహిరి, సజీవ స్మృతులు, స్నేహ ప్రియ, రాలిన రేకులు, నవతరం, ఎంత ఘాటు ప్రేమయో, పంతులమ్మ, వారసులు, కలకాదు సుమా, వంశాంకురం, అందని పిలుపు, నెలవంక, బిందు పథం, సుప్రియ, గడ్డితినే మనుషులు, మరో ప్రేమకథ, గాజు బొమ్మలు, ప్రేమ పంజరం, అపరంజి, సంసార నౌక, పుణ్య పురుషులు, ఋతుచక్రం, చిగురాకులలో చిలకమ్మ, మీరైతే ఏం చేస్తారు, ఆశయాల ఆఖరి మెట్టు, అధికారులు – ఆశ్రిత జనులు, సంధ్యారాగం, గెలుపు నాదే, అభినేత్రి, ఇల్లు కట్టి చూడుపెళ్ళి చేసి చూడు, శ్రీనిలయం, సృష్టిలో తియ్యనిది లాంటి 72 నవలలతో పాటూ దాదాపు 150 కథలు, 21 నాటికలు, 10 ఏకాంకికలు రాశారు. వీరి రచనలు ఆనాటి దిన, వార, మాస పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. ఆమె రచించిన 10 నవలలు మేన కోడలు, ప్రేమలు – పెళ్ళిళ్ళు, ఈ కాలం పిల్లలు, ఈ తరం మనిషి , కళ్యాణి, కలవారి సంసారం, చందమామ, తరం మారింది మొదలైనవి సినిమాలుగా నిర్మించ బడ్డాయి. 1977 లో తరం మారింది సినిమాకు నందిఅవార్డు లభించింది. ఆమె రచనలపై అనేక పరిశోధనలు జరిగాయి. 1965 నుండి రచనలు ప్రారంభించిన మాదిరెడ్డి సులోచన 1983 ఫిబ్రవరి 16న అకాల మరణం చెందే వరకు రచనను కొనసాగించారు.

గృహలక్ష్మి నవలకు 1978లో స్వర్ణ కంకణము లభించింది. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ కథా రచయిత్రి అవార్డులు పొందారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు విభిన్న సామాజిక సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని నవలలు వ్రాసి ఆంధ్ర పాఠకుల హృదయాలలో చిర స్మరణీయంగా నిలచి పోయిన మాదిరెడ్డి సులోచన 1984లో ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన దుర్ఘటనలో మరణించారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# వి'పత్తి'..

## దిగుబడి అంతంతే.. రాబడి లేదంతే..!!

**అన్నదాతలకు వాయు'గండం'..**
**అకాల వర్షాలతో రైతులకు తప్పని కష్టనష్టాలు**
**మద్దతు ధర దక్కక అవస్థలు.. అమ్ముకునేందుకు ఇక్కట్లు..**
**తేమ శాతం పేరుతో సిసిఐ కొనుగోళ్లు రిజెక్ట్..**
**తప్పక దళారులను ఆశ్రయం..అడ్డగోలు ధరలతో ఇష్టారాజ్యం..**
**సిసిఐ ద్వారా కొనుగోలు చేసింది "జీరో.."**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం)** పత్తి రైతులకు అల్పపీడనం "గండం"లా మారింది. ఒక పక్క సకా లంలో యూరియా అందక.. మరోపక్క భారీవర్షాలు దిగుబడులను దెబ్బతీయగా.. చేతికందిన కొద్దోగొప్పో పంటను అమ్ము కుందామంటే ఈ అకాల వర్షాల మూలంగా తేమ శాతం అధికంగా ఉంటుండడంతో సిసిఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులు రిజెక్ట్ చేస్తు న్నారు. దీంతో తీరా ఇక్కడి దాకా వచ్చినా అధికారులు రిజెక్ట్ చేస్తుండడంతో అసలే వానలు.. ఆపై ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు భాం మని భావించి అనివార్యంగా దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సిసిఐలో ఎలాగూ మద్దతు ధర రాదని భావించి చాలా మంది రైతులు వ్యాపారుల వద్దనే విక్రయిస్తున్నారు. ఇక ఇదే అదునుగా భావించి ఇష్టరాజ్యంగా క్వింటాళ్ కు రూ.5000, రూ.5200 లెక్కన కొనుగోలు చేస్తూ దండుకుంటున్నారు. ఇక తారం పేరుతో క్వింటాకు రెండు కిలోల చొప్పున అదనంగా కాటాలు వేస్తూ పత్తి రైతును చిత్తు చేస్తున్నారు.



**జిల్లాలో 2.21లక్షల ఎకరాల్లో సాగు...**
గత ఏడాది మిరప పంట నష్టాలు మిగిల్చిందని ఈసారి ఎక్కువమంది రైతులు పత్తిని నమ్ముకున్నారు. మొదట్లో వర్షాలు అనుకూ లించడంతో దిగుబడి బాగా వస్తుందని ఆశపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం 2,21,345 ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా, 26,56,140 క్వింటళ్ల దిగుబడి వస్తుందని అంచనా. కానీ పంట చేతికం దే సమయంలో వర్షాలు కురవడంతో చాలా మేర పూత, కాత రాలిపోయి.. కాయలు విచ్చుకోక దూది బయటికి రాలేదు. చేతికందిన అరకొర పంటనైనా అమ్ముకుందామంటే అకాల వర్షాలు మొదలయ్యాయి. దీంతో పత్తి రైతు కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. మార్కెటింగ్ అధికారులు ఈ పత్తి కొనుగోళ్లకు భద్రాద్రి జిల్లాకు సంబంధించి ఇల్లెందు మార్కెట్ పరిధి కారేపల్లిలోని లక్ష్మీప్రియ జిన్నింగ్ మిల్, శ్రీలక్ష్మీప్రియ కొటెక్స్ జిన్నింగ్ మిల్, కొత్తగూడెం మార్కెట్ పరిధిలోకి వచ్చే సుజాతనగర్ పరిధిలోని దేగలమడుగు వద్ద గల మంజిత్ జిన్నింగ్ మిల్, బూర్గంపాడు మార్కెట్ పరిధి బూర్గంపాడులోని అనూశ్రీ జిన్నింగ్ మిల్, శ్రీ లక్ష్మీనర్సింహ జిన్నింగ్ మిల్, శ్రీ రమేష్ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్, భద్రాచలం మార్కెట్ పరిధి అశ్వాపురంలోని శ్రీరామా జిన్నింగ్ మిల్లు లోపత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశారు. అయితే ప్రస్తుతం కొత్తగూడెం, ఇల్లందు, బూర్గంపాడు మార్కెట్ కమిటీల పరిధిలో ఆయా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కొనుగోళ్లు ప్రారంభించారు. అంత వరకు బాగానే ఉన్నా.. పత్తి అమ్ముకుందామని సిసిఐ కేంద్రానికి తీసుకువస్తే తేమ శాతం అధికంగా ఉంటుందని అధికారులు వెనక్కి పంపిస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక దళారులకు అమ్ముకుని రైతులు మోసపోతున్నారు.

**"మద్దతు" కష్టమేనా..!!**
పత్తి రైతులకు మద్దతు ధర ఆశలపై ఈ అకాల వర్షాల మూలంగా నీళ్లు చల్లినట్లయ్యింది. తీసిన పత్తి ఇంట్లో దాచుకుంటే తేమకు దూది నల్లబారుతుం దనే ఆందోళనతో రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారు. సిసిఐ మాత్రం తేమశాతం 8శాతం ఉంటేరూ.8110, 9శాతం ఉంటే రూ.8029, 10శాతం ఉంటే రూ.7948, 11శాతం ఉంటే రూ.7867, 12శాతం ఉంటే రూ. 7786 మద్దతు ధర చెల్లించాలని నిర్ణయించింది. కానీ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల మూలంగా హ్యుమిడిటీ అధికంగా ఉండడంతో పత్తిలో తేమశాతం 18 నుండి 25, 30 కూడా ఉంటుంది. దీంతో అధికారులు తేమ శాతం అధికంగా ఉందని అమ్ముకుందాని వచ్చిన రైతులను వెనక్కి పంపిస్తున్నారు. ఇదే అదునుగా భావించి ప్రైవేటు వ్యాపారులు మాత్రం దూది నల్లబారిందని, పింజ సరిగా లేదంటూ ధరలో కోత పెడుతున్నారు. క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.8,110 కాగా.. ఈ ధర ఇంతవరకు ఒక్క రైతుకూ దక్కడం దేవుడెరుగు సిసిఐ ద్వారా ప్రారంభించిన మూడు కేంద్రాల్లో పత్తి గింజ కూడా కొనలేదంటే రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.


**తేమ శాతం అధికంగా ఉండడంతో ఇబ్బందులు..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏడు మార్కెట్ కమిటీలకు గాను మూడు మార్కెట్ కమిటీల పరిధిలో మూడు సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. సిసిఐ నిబంధనల ప్రకారం తేమ శాతం 8 నుండి 12 ఉండాలి. కానీ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల మూలంగా 25 నుండి 30 వరకు ఉంటుంది. దీని వల్ల కొనుగోళ్లకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. ప్రారంభమైన మూడు కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు కొనుగోళ్లు ప్రారంభం కాలేదు.

**– జాలా నరేందర్, డీఎంవో, భద్రాద్రి కొత్తగూడెం**

# పల్లె తల్లి బాధలు



కోడి కూతలు మాయమై..
సెల్ అలారమ్ మోతలు మోగె
భానుడి స్పర్శ తాకినాకె..
ఊరంతా ఒళ్లు విరిచి లేచే
యాప పుల్లలు చిన్నబోయి..
టూత్ బ్రష్‌లు నోట్లో నాట్యమాడె !

సద్దన్నం అంతరించి..
ఇడ్లీ, చాయ్‌లు పుట్టుకొచ్చె
ఊరు సావడి ఎడారై..
టీవీలకు అతుక్కు పోయే
ఇంటి అరుగులు మూగబోయి..
సెల్ ఫోన్లో ఊరి జనం దూరె !

పొద్దుటి నుంచే పల్లె గాలిలో..
గుప్పున గుడుంబా వాసన కమ్మె
ఊరి జనం ఛీప్ లిక్కరు తాగి..
పల్లె దారులెంట ఊగి తూగి
ఇరుగు పొరుగు బంధాలు తరిగి..
యూట్యూబ్ ముచ్చట్లలో మునిగె !

బర్రె పాలు అరుదై పోయి..
ప్యాకెట్ పాలు దర్శనమిచ్చె
కూరగాయల పంట కరువై పోయి..
ఊరంతా దుకాణాలకు పరుగిడె
కోతుల దాడులకు భయపడి..
పల్లె పల్లంతా తలుపులు మూసె !

కాలి నడక, సైకిల్ దూరమై..
బైకులు, ఆటోలు పుట్టుకొచ్చె
పనిబాటలకు పల్లె జనమంతా..
పట్నం పనులకు ఎగబడె
పెంకుటిండ్లు కూలి పోయి..
కాంక్రీట్ కొంపలు ప్రత్యక్షమాయె !

సాగు భూమి ధరలు కొండెక్కి..
పట్నం ఆసాముల పంచన చేరె
అన్నదాత నాగలి తుప్పుపట్టి..
ట్రాక్టర్ మోతలు సాలు పట్టె
పల్లె వాసనలు పలుచబడి..
పట్నం మేకప్ రంగులు వేసె !

ఎద్దు ఎగుసం మాయమై%
%యాంత్రీకరణ పుట్టు కొచ్చె
నీతి న్యాయ బంధాలు కొండెక్కి..
వ్యాపార సంబంధాలు మెలిచె
పెళ్లి పందిళ్లు పాత కథలై..
టెంట్ షామియానాలు వెలిసె !

సర్కారు బడి పోరగాండ్లు..
ప్రైవేటు బడుల దారి పట్టె
మానవత్వాలు మాసి పోయి..
నకిలీ ఇకమతులు పక్కున నవ్వె
ఏక తాటిపై నడిచిన పల్లె..
ఎక్కెక్కి ఏడుస్తూ చేతులెత్తెసె !

**–మధుపాలీ**
**9949700037**

# నలభైల్లో అధిక బరువు.. తగ్గాలంటే..!



అధిక బరువు.. ఏ వయసు వారైనా సరే.. చాలామంది అంగీకరించలేని విషయమిది! అయితే ఎంత వద్దనుకున్నా.. 40 దాటాక చాలామంది మహిళలు క్రమంగా బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు మన శరీరంలో జరిగే మార్పులతో పాటు జీవనశైలి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని చెబుతున్నారు. మరి, ఈ సమస్యను అధిగమించి ఈ వయసులో ఫిట్‌గా ఉండడం సాధ్యపడదా అంటే.. అదీ మన చేతుల్లోనే ఉంది. ఇందుకోసం కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది అంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే బరువు అదుపులో ఉండాలి. అయితే వయసు పెరుగుతున్న కొద్దీ శక్తి క్షీణించడం వల్ల ఏ పని పైనా దృష్టి పెట్టలేం.. వ్యాయామమూ చేయలేం. మరోవైపు జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది క్రమంగా తీపి తినాలన్న కోరికను పెంచుతుంది. ఇలా అటు శరీరానికి శ్రమ లేక, ఇటు అనారోగ్యపూరిత ఆహారానికి అలవాటు పడడం వల్ల క్రమంగా బరువు పెరుగుతాం అంటున్నారు నిపుణులు.

**ఇవీ కారణాలే!**

★ జీవక్రియల పనితీరు నెమ్మదించడం వల్ల శరీరంలోకి చేరిన కొవ్వులు, క్యాలరీలు కరగడానికి చాలా సమయం పడుతుంది. ఇది క్రమంగా అధిక బరువుకు దారితీస్తుంది.

★ 40 దాటిన చాలామంది బరువు పెరగడానికి మెనోపాజ్ కూడా ఓ కారణమంటున్నారు నిపుణులు. ఈ వయసులో మెనోపాజ్‌కు చేరువవడం, లేదంటే అప్పటికే ఈ దశలోకి ప్రవేశించడం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్, టెస్టోస్టిరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత అధిక బరువుకు దారితీస్తుంది.

★ వయసు పెరిగే కొద్దీ శరీరంలో చక్కెర స్థాయుల్ని అదుపులో ఉంచే ఇన్సులిన్ హార్మోన్ పనితీరులోనూ మార్పులొస్తాయి. తద్వారా ఆకలేసినప్పుడల్లా తీపి పదార్థాల మీదకు మనసు మళ్లుతుంది. కోరిక చంపుకోలేక వాటిని ఎక్కువగా తీసుకుంటే అధిక బరువుతో పాటు టైప్-2 మధుమేహం బారిన పడే అవకాశాలూ ఎక్కువంటున్నారు నిపుణులు.

★ వయసు పెరిగే కొద్దీ వ్యాయామాలు చేయకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం.. మొదలైన వాటి వల్ల కూడా బరువు పెరిగే అవకాశం ఉంటుందట.

★ మెనోపాజ్‌కు చేరువయ్యే కొద్దీ వేడి ఆవిర్లు, అర్ధరాత్రి ఉన్నట్లుండి చెమటలు పట్టడం.. వంటి సమస్యలొస్తాయి. తద్వారా రాత్రుళ్లు సుఖ నిద్రకు దూరమవుతారు. దీనివల్ల ఒత్తిడి, ఆందోళనలు పెరిగిపోవడం.. జీవనశైలి అదుపు తప్పడం.. మొదలైనవి కూడా అధిక బరువుకు కారణమవుతాయట.

**అయినా ఫిట్‌గా ఉండచ్చు!**

40 దాటిన వారిలో ఇన్ని ప్రతికూలతలున్నా కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోగలిగితే బరువు అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా ఫిట్‌నెస్‌నూ సాధించచ్చంటున్నారు. అదెలాగంటే..!

★ బాదం పప్పులు, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు.. వంటి నట్స్‌ని సాయంత్రం స్నాక్‌గా తరచూ తీసుకోవడం మంచిది. తద్వారా ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండి.. ఆకలేయకుండా, ఇతర పదార్థాల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

★ తీసుకునే ఆహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి.

# విటమిన్ సితో మహిళలకు ఎంతో మేలు

## ఈ ఆహారాలను రోజూ తినాల్సిందే..!



మన శరీరానికి అవసరం అయిన అనేక పోషకాల్లో విటమిన్ సి కూడా ఒకటి. ఇది విటమిన్ల జాబితాకు చెందుతుంది. విటమిన్ సి ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. విటమిన్ సి మన శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే విటమిన్ సి స్త్రీలు, పురుషులకు వేర్వేరు లాభాలను అందిస్తుంది. ముఖ్యంగా స్త్రీలకు విటమిన్ సి ఎంతగానో దోహదం చేస్తుంది. స్త్రీలు కచ్చితంగా విటమిన్ సి ఉన్న ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చు. విటమిన్ సి నీటిలో కరిగే పోషక పదార్థం. దీన్ని శరీరం నిల్వ చేసుకోలేదు. కనుక రోజూ విటమిన్ సి అందేలా చూసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా మహిళలు విటమిన్ సి లభించేలా జాగ్రత్త పడాలి. దీని వల్ల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. మహిళలు రోజూ తగినంత విటమిన్ సి లభించేలా చూసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**చర్మ సంరక్షణకు..**

విటమిన్ సి వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మహిళలకు రోగ నిరోధక శక్తి కాస్త తక్కువగా ఉంటుంది. కనుక వారు రోజూ విటమిన్ సి ఉన్న ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ సి సరిగ్గా లభించకపోతే స్త్రీలకు డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. విటమిన్ సి ఉన్న ఆహారాలను రోజూ తింటుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల మహిళల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలను తగ్గించుకోవచ్చు. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. గర్భిణీలు విటమిన్ సి ఉండే ఆహారాలను తింటుంటే శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పుట్టుక లోపాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.




**రక్తహీనతకు..**

మహిళలు సహజంగానే నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. దీని వల్ల నెలసరి సమస్యలు వస్తుంటాయి. రుతుక్రమం సరిగ్గా అవదు. దీని వల్ల సంతానం కలిగే అవకాశాలు తగ్గిపోతాయి. అలాగే జీర్ణ సమస్యలు ఏర్పడుతాయి. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. కానీ విటమిన్ సి ఉండే ఆహారాలను రోజూ తింటుంటే ఈ సమస్యలు అన్నింటికీ చెక్ పెట్టవచ్చు. అలాగే హైబీపీ తగ్గుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇక పురుషుల కన్నా స్త్రీలలోనే రక్తహీనత సమస్య ఎక్కువగా వస్తుంది. కనుక వారు విటమిన్ సి ఉండే ఆహారాలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. విటమిన్ సి వల్ల ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో ఐరన్ లభిస్తుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**హార్మోన్, గర్భాశయ సమస్యలకు..**

విటమిన్ సి ఉండే ఆహారాలను తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. విటమిన్ సి వల్ల స్త్రీలలో ఈస్ట్రోజన్ స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల హార్మోన్ సమస్యలు, గర్భాశయ సమస్యలు ఉండవు. రుతుక్రమం సరిగ్గా ఉంటుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. ఇలా స్త్రీలకు విటమిన్ సి ఎంతో మేలు చేస్తుంది. కనుక వారు విటమిన్ సి ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఇక 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న బాలికలకు రోజూ 66 మిల్లీగ్రాముల మోతాదులో విటమిన్ సి అవసరం అవుతుంది. అదే 16 నుంచి 18 ఏళ్ల యువతులకు అయితే 68 మిల్లీగ్రాములు, 18 ఏళ్ల వయస్సు మించిన వారికి రోజుకు 65 మిల్లీగ్రాముల మోతాదులో విటమిన్ సి అవసరం అవుతుంది. టమాటాలు, కివీలు, క్యాబేజీ, నారింజ, నిమ్మ, ఉసిరికాయలు, క్యాప్సికం, అరటి పండ్లు, అన్ని రకాల బెర్రీలు, పైనాపిల్, జామ కాయలు, బొప్పాయి, ద్రాక్ష, దానిమ్మ, పచ్చి బఠానీలు, మామిడి కాయలు వంటి ఆహారాల ద్వారా విటమిన్ సి ని అధికంగా పొందవచ్చు.

# అవని

## మెరిసే జుట్టు కోసం..!

నిగనిగలాడే నల్లటి వాలు కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే ఈ హెయిర్‌ప్యాక్‌ను ప్రయత్నించి చూడండి అంటున్నారు నిపుణులు.

**కావాల్సినవి:**

కోడిగుడ్డు సొన
తేనె- ఒక చెంచా
ఆలివ్ ఆయిల్ - ఒక చెంచా
ఆముదం నూనె - ఒక చెంచా
ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా

**తయారీ:**

ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా కలపాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి.

ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచుకుంటే సరి.. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి అంటున్నారు నిపుణులు.






# మ్యూచువల్ ఫండ్స్‌కు షాక్

## ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పెట్టుబడులపై నిషేధం విధించిన సెబీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఈక్విటీ షేర్లు, సంబంధిత సాధనాల ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పాల్గొనకుండా మ్యూచువల్ ఫండ్ స్కీములను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిషేధించింది. యాంకర్ ఇన్వెస్టర్ కోటా లేదా ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) వంటి పబ్లిక్ ఇష్యూల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టేందుకు అనుమతించింది. ఈ మేరకు భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘానికి (యాంఫీ) రాసిన లేఖలో సెబీ స్పష్టం చేసింది. సెబీ (మ్యూచువల్ ఫండ్స్) రెగ్యులేషన్స్ 1996లోని 7వ షెడ్యూల్ 11వ క్లాజ్‌ను వివరిస్తూ.. స్టాక్ మార్కెట్లలో నమోదైన, త్వరలో నమోదు కాబోతున్న సెక్యూరిటీల్లో మాత్రమే ఈక్విటీ షేర్లు, ఈక్విటీ సంబంధిత సాధనాల్లో మ్యూచువల్ ఫండ్ స్కీముల పెట్టుబడులుండాలన్నది. యాంకర్ లేదా పబ్లిక్ ఇష్యూ ప్రారంభానికి ముందు జరిగే ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో మ్యూచువల్ ఫండ్స్ పాల్గొనవచ్చా? లేదా? అన్న ప్రశ్నలకుగాను సెబీ పైవిధంగా స్పష్టత ఇచ్చింది. ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పాల్గొనేందుకు అవకాశం ఇస్తే.. ఒకవేళ ఐపీవో ఆలస్యమవడం లేదా రద్దవడం జరిగితే అన్‌లిస్టెడ్ షేర్లలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులున్నట్టు అవుతుందని, ఇది రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినట్టే అవుతుందని సెబీ ఈ సందర్భంగా యాంఫీకి రాసిన లేఖలో తెలియజేసింది.

**రిస్క్ ఉన్నందునే..**

ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పెట్టుబడులకు మ్యూచువల్ ఫండ్స్‌ను అనుమతించడం ప్రమాదమనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సెబీ అధికారుల్లో ఒకరు అంటున్నారు. ఒకవేళ సదరు సంస్థ ఏదైనా కారణం చేత ఐపీవోకు రాకపోతే.. మ్యూచువల్ ఫండ్స్ స్కీముల్లో అన్‌లిస్టెడ్ షేర్లు ఎలా భాగం అవుతాయని, మదుపరులకు దీనివల్ల నష్టాలు వాటిల్లుతాయని చెప్పారు. మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేసే నిర్ణయాలనే సెబీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. స్టాక్ మార్కెట్లలో రకరకాల మోసాలు జరుగుతున్న నేపథ్యంలో అమాయక మదుపరుల రక్షణార్థం ప్రతీ అంశంపై లోతుగా దృష్టిసారిస్తున్నామనీ పేర్కొన్నారు.




**ఇండస్ట్రీకి దెబ్బ**

సెబీ తాజా నిర్ణయం.. కొన్ని మ్యూచువల్ ఫండ్స్‌కు భారీ ఎదురుదెబ్బగా మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అనేక మ్యూచువల్ ఫండ్స్.. మార్కెట్‌లో తమ లాభాలకు ప్రీ-ఐపీవోనే గొప్ప అవకాశంగా భావిస్తున్నాయి మరి. ప్రైవేట్ ఇన్వెస్టర్లకు ఈ ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్లలో పెట్టుబడులు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఐపీవోల్లో షేర్ల ధరలు పెరిగే వీలున్నందున తక్కువకే బడా మదుపరులు ఈ ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ మార్గాల ద్వారా ఆయా షేర్లను జేబులో వేసుకుంటున్నారు. అయితే సెబీ ఇప్పుడు దీనికి చెక్ పెట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఇప్పుడిదే హాట్ టాపిక్‌గా మారింది. సెబీ నిషేధంతో మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు లాభదాయకం కావన్న భావన ఇన్వెస్టర్లలో పెరగవచ్చన్న ఆందోళనల్ని మ్యూచువల్ ఫండ్స్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు తమ నిర్ణయాన్ని వెంటనే అన్ని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)లకు తెలియపర్చాలని యాంఫీకి సెబీ సూచించింది.

**పీఎంఎస్ వ్యాపార బదిలీ కోసం..**

ఒక పోర్ట్‌ఫోలియో మేనేజర్ నుంచి మరొక పోర్ట్‌ఫోలియో మేనేజర్‌కు పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) వ్యాపారం బదిలీ కోసం శుక్రవారం సెబీ ఓ క్రమబద్ధీకరించిన ప్రక్రియను పరిచయం చేసింది. ఈ కొత్త విధానంలో సెబీ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నాకే పోర్ట్‌ఫోలియో మేనేజర్ తమ పీఎంఎస్ వ్యాపారాన్ని బదిలీ చేయగలరు. ఇదిలావుంటే నాన్-కన్వర్టబుల్ సెక్యూరిటీస్ కలిగిన సంస్థల అన్‌క్లెయిమ్డ్ నగదు కోసం నిబంధనల సవరణకు సెబీ యోచిస్తున్నది.

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్

## సెన్సెక్స్ 344 పాయింట్లు డౌన్



ముంబై, అక్టోబర్ 24: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో వరుసగా ఆరు రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం కూడా నష్టాలను మరింత పెంచాయి. ఇంట్రాడేలో 600 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు వారాంతం మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 344.52 పాయింట్లు కోల్పోయి 84,211.88 వద్ద ముగిసింది. 2,323 షేర్లు నష్టపోగా, 1,853 షేర్లు లాభాల్లో ముగిశాయి. మరో సూచీ నిఫ్టీ కూడా 96.53 పాయింట్లు కోల్పోయి 25,795.15 వద్ద స్థిరపడింది. మొత్తంమీద ఈవారంలో సెన్సెక్స్ 259.69 పాయింట్లు, నిఫ్టీ 85.3 పాయింట్ల చొప్పున అధికమయ్యాయి. సూచీల్లో హిందుస్థాన్ యూనిలీవర్ అత్యధికంగా 3.20 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. భారత్-అమెరికా దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై తొందరపడటం లేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, పవర్, కన్స్యూమర్ డ్యూరబుల్, సర్వీసెస్ రంగ షేర్లు నష్టపోయాయి. కానీ, మెటల్, టెలికాం, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, ఎనర్జీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.

# మాది స్వతంత్ర నిర్ణయం.. ఎవరి ఒత్తిళ్లూ లేవు: ఎల్ఐసీ

అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులపై ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ (LIC) క్లారిటీ ఇచ్చింది. పెట్టుబడులపై తమది స్వతంత్ర నిర్ణయమని, ఇందులో ఎవరి ఒత్తిళ్లూ లేవని స్పష్టంచేసింది. అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబడుల వెనుక ప్రభుత్వ హస్తం ఉందంటూ వాషింగ్టన్ పోస్ట్ చేసిన ఆరోపణల నేపథ్యంలో ఎల్ఐసీ ఈ మేరకు వివరణ ఇచ్చింది. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం ఓ పోస్ట్ పెట్టింది.

ఓవైపు అప్పులు, మరోవైపు అమెరికా సంస్థల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న వేళ ఈ ఏడాది మొదట్లో అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిందంటూ వాషింగ్టన్ పోస్ట్ తాజాగా ఓ కథనం వెలువరించింది. ప్రభుత్వ అధికారుల నుంచి ప్రణాళిక మేరకే ఎల్ఐసీ భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టిందంటూ ఆరోపించింది. దీనిపై తాజాగా ఎల్ఐసీ స్పందిస్తూ.. ఆరోపణలు నిరాధారమని




పేర్కొంది. పెట్టుబడులపై తమదే తుది నిర్ణయమని తెలిపింది. ఇందులో ఆర్థిక మంత్రిత్వ శాఖ గానీ, ఇతర శాఖల ప్రమేయం గానీ లేదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ బోర్డు ఆమోదించిన విధానాల అనుసరించి పెట్టుబడులపై స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటామని ఎల్ఐసీ పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాలకు అనుగుణంగా అత్యుత్తమ ప్రమాణాలు ఎల్ఐసీ పాటిస్తూ వస్తోందని, అలాంటి సంస్థపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికింది.

**30 కోట్ల మంది ఎల్ ఐసీ పాలసీదారుల సేవింగ్స్ దుర్వినియోగం: కాంగ్రెస్ ఆరోపణలు**

జీవిత బీమా కంపెనీ అయిన ఎల్ఐసీకి దేశంలోని టాప్-500 కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి. 2014లో ఈ మొత్తం రూ.1.56 లక్షల కోట్లు ఉండగా.. ఈ మొత్తం రూ.15.6 లక్షల కోట్లకు పెరిగింది. అంటే గడిచిన పదేళ్లలో 10 రెట్లు పెరిగింది. ఒక్క అదానీనే కాదు రిలయన్స్, ఐటీసీ, టాటా గ్రూపు కంపెనీల్లోనూ ఎల్ఐసీకి పెద్ద మొత్తంలో వాటాలు ఉన్నాయి. అదానీ గ్రూపులో 4 శాతం వాటా (రూ.60 వేల కోట్ల పెట్టుబడి) ఉండగా.. రిలయన్స్‌లో 6.94 శాతం వాటా (రూ.1.34 లక్షల కోట్లు); ఐటీసీలో 15.86 శాతం (రూ.82,800 కోట్లు); హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో 4.89 శాతం (రూ.64,725 కోట్లు); ఎస్‌బీఐలో 9.50 శాతం (రూ.79,361 కోట్లు) పెట్టుబడులు ఉన్నాయి. టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ ఐటీ సేవల సంస్థ ఒక్క టీసీఎస్‌లోనే 5.02 శాతానికి సమానమైన రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడులు ఎల్ఐసీకి ఉన్నాయి.

# ఫెడరల్ బ్యాంకులో బ్లాక్ స్టోన్ రూ.6,196 కోట్ల పెట్టుబడి

## ప్రిఫరెన్షియల్ ఇష్యూ రూపంలో ఇన్వెస్ట్‌మెంట్
## 18 నెలల్లో 9.99 శాతం వాటాగా మారనున్న వారంట్లు

ప్రైవేట్ రంగ బ్యాంక్ ఫెడరల్ బ్యాంక్‌లో అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బ్లాక్‌స్టోన్ రూ.6,196.51 కోట్లను ఇన్వెస్ట్ చేయనుంది. తన ఏషియా2 టోప్కో 13 పీటీఈ లిమిటెడ్ ద్వారా ప్రిఫరెన్షియల్ ఇష్యూ రూపంలో పెట్టుబడి పెట్టనుంది. బ్యాంక్ 27.30 కోట్ల వారంట్లను జారీ చేస్తుంది. ఫ్యూచర్‌లో ఒక్కో వారంట్ రూ.227 ధరకు, రూ.2 ఫేస్ వాల్యూ గల షేరుగా మారుతుంది. వారంట్లతో భవిష్యత్‌లో నిర్దిష్టమైన ధర దగ్గర షేర్లను కొనుగోలు చేసే హక్కు ఇన్వెస్టర్‌కు ఉంటుంది. ఫెడరల్





బ్యాంక్ ఇష్యూ చేసిన వారంట్లు 18 నెలల గడువు కలిగి ఉంటాయి. బ్లాక్‌స్టోన్ తన పెట్టుబడిలో 25శాతం అమౌంట్‌ను మొదట చెల్లించాలి. మిగిలిన 75శాతం అమౌంట్‌ను వారంట్లను షేర్లుగా మార్చేటప్పుడు చెల్లించాలి. గడువు ముగిసే వరకు షేర్లుగా మారని వారంట్లు రద్దవుతాయి. రిఫండ్ ఉండదు. వారంట్లు పూర్తిగా మార్చిన తర్వాత బ్లాక్‌స్టోన్‌కి ఫెడరల్ బ్యాంక్‌లో 9.99శాతం వాటా, ఒక డైరెక్టర్ పదవి దక్కుతుంది. బ్యాంక్ వచ్చే నెల 19న ఈజీఎం నిర్వహించి ఈ డీల్‌పై షేర్‌హోల్డర్ల అనుమతి కోరనుంది.

## డివిజన్‌లో సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా..
### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, అక్టోబర్ 25 (నినాదం):** మచ్చ బొల్లారం డివిజన్‌లో సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ లో 63 లక్షల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రారంభించినకార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ విజయ్ విహార్ జీఎంఆర్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. విజయ్ విహార ఎంక్లేవ్ లో అంతగత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని కాలనీ వారు డ్రైనేజీ వ్యవస్థ బాగు చేసిన తర్వాతనే రోడ్లు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎన్ రాజిరెడ్డి, రవీందర్, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దిడ్ల స్వామి, లడ్డు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆలయంలో చోరీ : అమీన్పూర్‌లో ఘటన



**పటాన్‌చెరు, అక్టోబర్ 25(నినాదం):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్‌గూడా గ్రామంలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ జరిగింది. రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి ఆంజనేయ స్వామికి అలంకరించిన కేజీ వెండి కిరీటం, తులం బంగారం, హుండీలో ఉన్న సుమారు లక్ష రూపాయల నగదు అపహరించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేష తెలిపారు. చోరీ దృశ్యాలు ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు సమాచారం. ఘటనపై అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై బిఆర్ఎస్ నాయకులతో కేటీఆర్ సమీక్ష



**అల్వాల్, అక్టోబర్ 25 (నినాదం):** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావుఅధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ నీ గెలిపించేందుకు పార్టీ నాయకులు సమష్టిగా కృషి చేయాలని కేటీఆర్ ఎన్నికల వ్యూహం, బూత్ స్థాయి బలపరచడం, ఓటర్లతో కమ్యూనికేషన్ కొనసాగించడం వంటి అంశాలపై కేటీఆర్ టిఆర్ఎస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సోమాజిగూడ క్లస్టర్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ బూత్ నంబర్లు 303 నుండి 310 వరకు ఇన్‌చార్జిగా ఉన్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు కార్యక్రమంలో హాజరయ్యారు.

## స్వర్గీయ మల్లారెడ్డికి ఘన నివాళి



**జిన్నారం, అక్టోబర్ 25 (నినాదం):** జిన్నారం అక్టోబర్ 25:- బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ వ్యవస్థాపకులు, మాజీ వార్డు సభ్యులు స్వర్గీయ మల్లారెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన కుమారుడు, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి మల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మల్లారెడ్డి ప్రజా సేవా స్ఫూర్తి, బొల్లారం అభివృద్ధి పట్ల ఆయన చూపిన అంకిత భావాలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కార్యకర్తలు, అభిమానులు,మల్లారెడ్డి సాధారణ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారు, ఆయన సేవలు తరతరాలకు ఆదర్శం అని అన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం డిజైర్ సొసైటీ లోని అనాథ పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# డ్రైనేజీ సమస్యపై హైకోర్టు జోక్యం

### అధికారులకు ఆదేశాలు
### హర్షం వ్యక్తం చేస్తూ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు చెప్పిన స్థానిక ప్రజలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్25(నినాదం):** కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ లోని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసుల దీర్ఘకాలిక సమస్యకు కోర్టు పరిష్కారం చూపింది. ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న దాదాపు 800 మందికి కోర్టు ఉత్తర్వులతో ఊరట లభించింది. గత మూడు సంవత్సరాలుగా సరిహద్దులోని శివ సాయి ఎన్ క్లేవ్ నుండి జనప్రియ సిల్వర్ క్రెస్ట్ మీదుగా పారుతున్న డ్రైనేజీ వల్ల రోగాలు బారిన పడుతున్నామని, డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపించాలని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్న లాభం లేకుండా పోయింది. దీంతో సదరు సమస్యను హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన సామాజిక కోణంతో సమస్యకు పరిష్కారం చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టులో కేసు వేసి ఎన్నో ఏళ్లగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు రెండు వారాలలోపు పరిష్కారం చూపించారు. సంబంధిత అధికారులు నూతన డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపాలని హైకోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చారు. ఈ సమస్యపై కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న సొసైటీ సభ్యులు రజిత, విపణి, కిరణ్, వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
### సీఐ సీతారాం



**మహేశ్వరం, అక్టోబర్ 25 (నినాదం):** విద్యార్థులు డ్రగ్సు దూరంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ సీతారాం కోరారు. మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువ కులు, విద్యార్థులు డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కోరారు. విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని పేర్కొ న్నారు. పుస్తకాలతో కుస్తీ పట్టాలని సూచించారు. డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు అలవాటు పడితే మనం ఏం చేస్తున్నామో తెలియదని పేర్కొ న్నారు. డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార లాంచనాలతో.. సైనికుడు వెంకట్ రెడ్డి అంత్యక్రియలు





**వికారాబాద్, అక్టోబర్ 25(నినాదం ):** వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం వట్టి మీనపల్లి గ్రామానికి చెందిన యువ సైనికుడు మో ముల వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే ఆయన అంత్యక్రియలు అధికార లాంచనాలతో శనివారం ఆశేష ప్రజానీకం మధ్య ఆయన స్వగ్రామంలో నిర్వహించారు. సైనికులు వెంకట్ రాంరెడ్డి శవ పే టికపై జాతీయ జెండాను ఉంచి వందన సమర్పన చేశారు. అనంతరం పేటికను స్మాశనం వరకు సైనికులు మోశారు. అక్కడ కూడా ఆర్మీ అధికారులు ఆనంద్ సింగ్, అరవింద్ కుమార్ యాదవ్ జే సి వో,ఆధ్వర్యంలో సైనికులు మూడు రౌండ్స్ గాలిలో కాల్పులు జరిపాక వెంకట్ రాంరెడ్డి చితికి తండ్రి మోహన్ రెడ్డి అశ్రునయనాలతో నిప్పు అంటించారు. బంధువులు, గ్రామస్తులు అంత్యక్రియల్లో అధిక సంఖ్యలో పాల్గొని నివాళ్ళు అర్పించారు. అంత్యక్రియలకు స్థానిక చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య పీ ఏ సి ఎస్ చైర్మన్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, నాయకులు ప్రశాంత్ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ అకాల మృతి చెందిన వెంకట్ రాంరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా చేకూరే ప్రతి ప్రయోజనాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సైనికుడిగా విధులు నిర్వహించడం అదృష్టం కావాలని ఆలాంటి ఉన్నత స్థానంలో ఉన్న వెంకట్ రాంరెడ్డి మృతి కలిచి వేసిందని ఆయన అన్నారు. శాఖ పరమైన సహాయాన్ని కూడా త్వగతిన అందించేందుకు కృషి చేయాలని అక్కడే ఉన్న ఆర్మీ అధికారులను కోరారు.

## క్లీన్ కాప్రాకు ప్రతిఒక్కరూ సహకరించాలి
### డిప్యూటీ కమిషనర్ జగన్



**కాప్రా, అక్టోబర్ 25 (నినాదం):** కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల ప్రకారం కమలానగర్, భవాని నగర్, జై జవాన్ కాలనీ ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా క్లీన్ కాప్రా నినాదంతో ఇండ్ల నుండి అపార్ట్మెంట్ల నుండి వ్యాపార స్థలాలలో నిరుపయోగంగా ఉన్న వస్తువులు అనగా సోఫా సెట్లు కుర్చీలు పరుపులు ఎలక్ట్రానిక్ వస్తువులను కాప్రా హెల్త్ అండ్ శానిటేషన్ విభాగము సిబ్బంది ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్ సుధీర్, రాజన్ ,రామకృష్ణ, ధర్మేందర్, శ్రీనివాస్,కృష్ణ, ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి అరవింద్ అంజలి, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి గారు వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి పెంటయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ పిఎన్ రావు, ట్రెజరర్ మదన్ భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్ హనుమయ్య, పుల్లారావు జాయింట్ సెక్రెటరీ సదాలక్ష్మి, ట్రెజరర్ శేషు రామరాజు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**కాప్రా, అక్టోబర్ 25 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో 8 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు, 4.10 లక్షల రూపాయలుతో తాగునీటి పైపు లైను పనులకు మరియు 20.50 లక్షల రూపాయలతో న్యూ భవాని నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు, దుల్మిట్ట దయాకర్ రెడ్డి, బాను చందర్ రెడ్డి, కటర్ల శేఖర్, ధర్మారెడ్డి, మెయిన్ పాషా, శ్రీనివాస్ రావు, రాఘవచారి, ఇస్మాయిల్, ప్రదీప్, ముబీన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, ఉస్మాన్, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నినాదం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలుపించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమే అన్నారు. చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఎల్లకొండ శివాలయాన్ని సందర్శించిన కలెక్టర్





**వికారాబాద్, అక్టోబర్ 25(నినాదం):** వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం,ఎల్లకొండ గ్రామంలో కొలువు దీరిన శివ పార్వతుల దేవాలయాని శనివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తో కలిసి దర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఉన్న పురాతన జైన విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగాణంలో ఉన్న జైనా విగ్రహాలు పరిరక్షిస్తామని శివాలయంలో ఉన్న వందల ఏళ్ల నాటి జైన విగ్రహాలను పూరాతన ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండిపోవడం బాధాకరమని అన్నారు. గ్రామంలో జైన మతస్థులు లేకపోవడం,ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతి లో ఉంటాయన్నారు. అందువల్ల ఆ విగ్రహాల ప్రాముఖ్యతను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి లేదా హైద్రాబాద్ కు తరలిస్తే బాగుంటుందని, జైన మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని, అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇందుకు గ్రామ పెద్దలు స్పందిస్తూ అతి పురాతన దేవాలయము అయినందున విగ్రహాలను తరలించరాదని కలెక్టర్ ను కోరారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలె యాదయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల తరలింపు కోసం కృషి చేయాలని కల్లెక్టర్ ను కోరారు. అనంతరం గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన దేవాలయాన్ని, మరియు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమమలో ఏం పి డి ఓ అనురాధ , తహసిల్దార్ బుచ్చయ్య, ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరలు పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం



**అల్వాల్, అక్టోబర్ 25(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బూత్ నంబర్ 368 బూతు పరిధిలో సాయిబాబా నగర్. బోర్ బండ. ల లో చింతల మాణిక్ రెడ్డి మేడ్చల్ అర్బన్ డిస్టిక్ సెక్రెటరీ ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ బిజెపి సీనియర్ నాయకులు విస్తూత్ర ప్రచారాన్ని నిర్వహించారు. బూతు పరిధిలోని ఇంటింటికి వెళ్లి ఓటర్లను ప్రత్యక్షమ కలుస్తూ బిజెపి అభ్యర్థి కరపత్రాలను అందజేసి మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లను అభ్యర్థించారు. మాణిక్య రెడ్డి. సీనియర్ బిజెపి నాయకులు శ్రీనివాస్ వర్మ ఓటర్లను కోరారు. తాము చేస్తున్న ప్రచారంలో ప్రజలు బిజెపి పార్టీని ఆదరించి తమ ప్రచారానికి అనూష స్పందన లభిస్తుందని ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తూ హామీలను ఇస్తున్నారని రాబోయే రోజులలో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఇందుకోసం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను అందరిని బిజెపి అభ్యర్థి ఆశీర్వదించి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, నవీన్ రెడ్డి, కన్న, నకిరాయి, వీరమని, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

### జెఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, అక్టోబర్ 25 (నినాదం):** ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు వరం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు ప్రజల వద్దకే ప్రజా పాలనలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిజేఆర్ నగర్ కాలనీకి చెందిన రాజశేఖరాచారి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 50 వేల రూపాయల చెక్కును జవహర్ నగర్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్ తో కలిసి రాజశేఖరాచారి కి అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల అభ్యున్నతి కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, పేద ప్రజలు నివసించే జవహర్ నగర్ లో ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్ల శ్రీనివాస్, కొయ్యాడ అజయ్ కుమార్, సాయి కృష్ణ ,మధు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**కాప్రా, అక్టోబర్ 25 ( నినాదం ) :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా డివిజన్ నాయకులతో కలసి కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, బొడిగె ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, గోపాల్ యాదవ్, శ్రవణ్ కుమార్ గౌడ్, ఆనంద్ రాజు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, సదానంద్, వెంకటరెడ్డి, ముత్యాలు, వెంకట్ గౌడ్, నజీర్, కృష్ణ, గిరిజ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ
### రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుర్ర శ్రీనివాస్ గౌడ్



**సిద్దిపేట (నినాదం):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ శనివారం రోజున హుస్నాబాద్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికులు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర ఎంకన్న గౌడ్, పాకాల శ్యాంసుందర్ గౌడ్, బుర్ర జగన్ గౌడ్, బొమ్మ గాని సదానందం గౌడ్, మిత్రులు పూదరి రామన్న, పున్న చందు, బొడ్డు శ్రీనివాస్, బత్తుల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ



**మహేశ్వరం, అక్టోబర్ 25 (నినాదం):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్, బాలాపూర్ పాత గ్రామంలో రెండో విడతగా ఐదు ఇళ్లు మంజూరు అయ్యాయి. మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (%ఖూ=%) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పెద్దింటి కవిత గారికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 15వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బాల్ నింగని జంగయ్య మాట్లాడుతూ ు "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహరహిత కుటుంబాలందరికీ సొంత ఇళ్లు కల్పించడమే ఇందిరమ్మ ఇండ్లు పథకం లక్ష్యం. ప్రతి అర్హ కుటుంబానికి ఇళ్లు మంజూరయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్యారగారి శ్రీధర్ గారు, నిరుడు శ్రీరాములు, 15వ డివిజన్ ఆఫీసర్ రమేష్ గారు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# రోళ్ల వాగు షెటర్లు బిగించలేని అసమర్థులు

## మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 25 (నినాదం):** అభివృద్ధి అంటే ప్రాంతా అభివృద్దా..? లేక మీ సొంత అభివృద్దా అని జగిత్యాల మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం సారంగాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ప్రాంత రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే రోళ్ల వారు ప్రాజెక్టుకు సెంటర్లు బిగించలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభివృద్ధి అంటూ నియోగ వర్గ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. పైసా లేదన్న సీఎం ప్రభుత్వం లో కోట్ల నిధులు ఎట్లా తెస్తారని ప్రశ్నించారు. పదేళ్లు అధికారం అనుభవించినపుడు బీర్ పూర్ పర్యాటక ప్రాంతమని యాది రాలేదా అన్నారు. రోళ్లవాగుకు షెటర్ లు బిగించలేని అసమర్థత ప్రభుత్వమా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కమిషన్ల కోసం చేసే పనులకు అభివృద్ధి పేరు పెడుతున్నారు అన్నారు. 95% పై చిలుకు పనులు కేసీఆర్ గారి హయాంలోనే పూర్తి అయ్యాయి అన్నారు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో షెటర్ లు బిగించలేని దౌర్భాగ్యమా? ఎమ్మెల్యే సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. షెటర్ లు బిగించేదుకు పైసలు లేని వ్యక్తులు పర్యాటక ప్రాంతంగా బీర్ పూర్ ని ఎట్లా అభివృద్ధి చేస్తారన్నారు. సారంగాపూర్- బీర్ పూర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం ఎమ్మెల్యే మానుకోవాలన్నారు. కోట్ల నిధులను తెస్తున్నామని చెప్పి, అభివృద్ధి ముసుగులో షాడో కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తారని సీనియర్ నేతలే ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కన్న, కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి పై ఎమ్మెల్యే గారు శ్వేతాపత్రం విడుదల చెయ్యాలన్నారు గత ప్రభుత్వం చేపట్టిన పనులను పూర్తి చెయ్యడం గెలిచిన ఎమ్మెల్యే లు, ప్రభుత్వం బాధ్యత అన్నారు ఆ బాధ్యత విస్మరించేలా వ్యవహరించడం సరికాదన్నారు సారంగాపూర్ మండలం కోనాపూర్ బ్రిడ్జి 5కోట్ల 50 లక్షలు మంజూరై, రెండేళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు పెంబట్ల పెద్దమ్మ ఆలయం కోటి 56 లక్షలు రోడ్డు పనులు, రంగపేట నుండి ఆలూరు రోడ్డు, ఒడ్డెర కాలనిలో 65లక్షలు పనులు ఎందుకు పూర్తి చెయ్యడం లేదన్నారు నిధులు లేని ప్రభుత్వం లో ఉండి నిధులు ఎట్లా తెస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు పర్యాటక ప్రాంతం చెయ్యలేదన్నారు. మండల అధ్యక్షులు తేలు రాజు, సాగి సీనియర్ నాయకులు సత్యం రావు, ఆనంతుల గంగారెడ్డి, వోడ్నాల జగన్, బైరి మల్లేశం, సంబరి గంగాధర్, జలంధర్, రామానుజం, భాస్కర్ నాయక్, సుమన్ నాయక్, లింగన్న,వంశీ, మర్రి గంగన్న, రాయమల్లు, శ్రీను, వంశీ నాయకులు పాల్గొన్నారు.


# పేద విద్యార్థులకు రాయితీతో కూడిన కార్పోరేట్ విద్య

**కరీంనగర్ , అక్టోబర్ 25(నినాదం):** పదో తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100 శాతం. వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను బహుమతులను అందించడానికి శ్రీచైతన్య ఐఐటీ, జెఈఈ,నీట్ అకాడమీ నందు నవంబర్ 2న స్కాలర్షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి తెలిపారు. విలేకర్ల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ, ప్రతిభ, ఆర్థిక స్తోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటి-జేఈఈ మెయిన్స్, నీట్ ఎప్సెట్ శిక్షణ తో పాటు ఇంటర విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో తమ శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్టు నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ మార్కుల ఆధారంగా 100శాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లాప్టాప్, 2 నుండి 10వ ర్యాంకు వరకు బహుమతులు టాబ్స్ రివార్డులు అందజేస్తామని అన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్టు విజయవంతం చేయడానికి తల్లిదండ్రులకు, స్కూల్ యాజమాన్యం తోడ్పాడాలని కోరారు. ఈ స్కాలర్ షిప్ టెస్టు విజయవంతం చేయాలని అధ్యాపక అధ్యాపకేతర బృందానికి తెలియజేశారు. పరీక్ష,రిజిస్ట్రేషన్ వివరాలు పరీక్ష ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వివరాలను నవం బర్ 1వ లేదా అంతకుముందే విద్యార్థులకు తెలియజేస్తారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి గాని లేదా వెబ్సైటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 98485 87584, 99123 49038, 9000993705, 98490 72929 ఫోన్ నంబర్ల లో సంప్రదించాలని సూచించారు. అనంతరం స్కాలర్ షిప్ కరపత్రులను అవిష్కరించారు.

# కార్తీక మాస ఉసిరిక చెట్టు.. నీడన భోజనం

## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉసిరిక భోజనాలు

## దాతల సహకారంతో కొనసాగుతున్న అన్న ప్రసాదం



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం) :** కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా నాలుగు సోమవారాలు దాతల సహకారంతో ఉసిరి చెట్టు నీడన భోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అత్యంత పవిత్ర మాసంగా పరిగణించబడే కార్తీకమాస పర్వదినం సందర్భంగా విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో భోజనాల నిర్వహణ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం తో పాటు కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు నిర్వహించే ఉసిరిక చెట్టు నీడన భోజనానికి సహకరిస్తున్న దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**కార్తీక మాస ఉసిరిక చెట్టు నీడ న భోజనం**
దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి. ఇది సకల మానవాళిని రక్షిస్తుంది. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కల్లో మేటి ఉసిరి.. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే ఈ కార్తీక మాసం నాలుగు సోమవారాలు విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంట ఆలయంలో ఉసిరిక చెట్టు నీడ లోవన భోజనాలు నిర్వహించడం జరుగుతుంది . పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహంతో నిర్వహిస్తున్న అన్నదానంలో ప్రతి సోమవారం 25 వందల నుండి 3,000 మంది వరకు భక్తులు భోజనం చేయడం జరుగుతుందని అన్నపూర్ణ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద వితరణకు జమ్మికుంట పట్టణంలోని దాతలు సహాయ సహకారాలు అందిస్తూ ఆ విశ్వేశ్వరుని కృపకు పాత్రులు అవుతున్నారని పేర్కొన్నారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో కెమిస్ట్రీ వీక్ సంబరాలు



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం):** విద్యా రంగంలో రసాయన శాస్త్రానికి చాలా విశిష్టత ఉన్నదని, రసాయన శాస్త్రం ద్వారా అనేక విషయాలను తెలుసుకోగలుగు తామని తద్వారా దైనందిన జీవిత కార్యకలాపాలను సైతం చాలా సులభంగా కొనసాగించగలుగుతామని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రసాయన అణు వులు అద్భుత రసాయన, భౌతిక ధర్మాలతో మన జీవనశైలిని సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. రసాయన శాస్త్రంలో అనేక పరమాణు అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవాలని, ఆ విషయాలను చాలా సంగ్రహంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకున్నట్లయితే అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహిం చి రసాయన శాస్త్రంలో నూతన అధ్యాయాలకు శ్రీకారం చుట్టా రని చెప్పారు. వైద్యం, వ్యవసాయం, శక్తి కొత్త పదార్థాల తయా రీకి రసాయనశాస్త్రం చాలా దోహదపడుతుందని అభిప్రా యపడ్డారు, ప్రధానంగా రోజువారి కార్యకలాపాలలో ఉపయోగి స్తున్నటువంటి పలు వస్తువులను, ఆరోగ్య సంరక్షణకై ఉపయోగి స్తున్నటువంటి పలు ఔషధాలను సైతం రసాయన శాస్త్రం ద్వారా అభివృద్ధి పరుస్తామని తెలియపరచారు. కూడు, గూడు, గుడ్డ రసాయన పదార్థాలే అని, రసాయన శాస్త్రంలో పట్టు సాధింప చేయడానికి, పెంపొందించడానికి విచ్చేసిన టువంటి ఆత్మీయ అతిథి డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, అనువుల మధ్య బంధాలను తెలిపేది రసాయన శాస్త్రమని, వివిధ ఆకృతులను సైతం రసాయన శాస్త్రంలో మనం తెలుసు కుంటామని చాలా ఉత్సాహపరిచేటువంటి విషయాలను రసాయన శాస్త్రం ఒకటి అని గుర్తు చేశారు. మన దేశంలోని ప్రముఖ రసాయన ప్రముఖ శాస్త్రవేత్తలైన హరి గోవింద్ గుయానా, సత్యేంద్రనాథ్ బోస్, రామకృష్ణన్, సి.వి.రామన్ తదితరులు రసాయన శాస్త్రంలో నిష్ణాతులుగా ఖ్యాతి గడించారని, అనేక విషయాలను ఆవిష్కరింప చేశారని గుర్తు చేశారు.
ఈ శాస్త్రంలోని ప్రధాన విషయా లైనా విశ్లేషణాత్మకంగా ప్రయోగాత్మకంగా తెలుసుకోవడం ద్వారా ఎన్నో కొత్త విషయా లను వస్తువులను కనుగొంటామని చెప్పారు. ప్రతి విద్యార్థి రసాయన శాస్త్రంలో నైపుణ్యం సాధించే విధంగా పలు ప్రక్రియలను కొనసాగి పట్టు సాధించారని అభిప్రాయ పడ్డారు. ముఖాముఖిలో భాగంగా పలు బోధనా పద్ధతులను విద్యార్థులకు తెలియ పరచి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేస్తమా నువ్వెక్కడా...!

# నీ మరణం మాకు తీరని లోటు

### శ్రీవర్షిత మృతితో సహచర విద్యార్థుల కన్నీటి వీడ్కోలు



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** ఎక్కడెక్కడో పుట్టినం, మనందరం ఈ చదువుల తల్లి ఒడిలో కలుసుకున్నం... నువ్వు ఇలా చెయ్యడం మేము జీర్ణించుకోలేక పోతున్నాం...నువ్వు చదువులో ఫస్ట్, క్లాస్ లీడర్ వీ, స్కూల్ లీడర్ వీ,మా అందరితో కలిసిమెలసి ఉన్న నువ్వు ఇక మాకు కనిపించవా నేస్తమా... నీ క్షణిక ఆవేశంలో మనం కలిసి ఉన్న ఆలోచనలే నీకు గుర్తు రాలేదా... ఎలా వెళ్ళిపోయావ్ నేస్తమా...! మమ్మల్ని వదిలి ఎలా వెళ్ళావ్.... ఇక నువ్వు మాకు కనిపించవు కదా నేస్తమా అని ఈ పిల్లలు ఏడుస్తుంటే ... వీళ్లను చూసిన గుండెలు బరువెక్కిఆ పిల్లల కళ్ళల్లోంచి నీళ్లు ఏరులై పారుతూ... వాళ్ళ ఏడుపు ఆ భగవంతునికి వినిపిం చేలా ... దేవుడా మా నేస్తాన్ని మాకు వెనక్కి పంపించు అని ఆ పిల్లల ఏడుపుచూస్తుంటే.... రాయికైన కంటనీరురాక పోదేమో...వంగర గురుకులం లో 10 వ తరగతి అమ్మాయి చనిపోతే అక్కడ జరిగిన సంఘటన. తమతో పాటు చదువుకున్న తోటి స్నేహితురాలు ప్రతినిత్యం నిద్రలేవగానే తన మాటలతో చేష్టలతో అందరినీ ఆకర్షించి అందరి మనసులో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని గుర్తింపును పొందిన తోటి స్నేహితురాలు క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయానికి తమ ఎదుట లేకుండా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తోటి స్నేహితులంతా టిఫిన్ చేసేటప్పుడు కానీ, అన్నం తినేటప్పుడు కానీ తన స్నేహితురాలు కనిపించకపోవడంతో కన్నీరు మున్నీ రుగా గా విలపిస్తూ స్నేహితురాలు జ్ఞాపకాల ఒడిలో నెమరు వేసుకుంటూ బాధాతప్త హృదయాలతో హాస్టల్ వసతి గృహంలో మౌనంగా కూర్చుని ఉండిపోయారు.

## కమనీయం రమణీయం...

# షష్టిపూర్తి మహోత్సవం

### వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా షష్టిపూర్తి

### సామూహిక షష్టిపూర్తి కార్యక్రమానికి విశేష స్పందన

### కార్యక్రమంలో పాల్గొన్న 375 మంది జంటలు



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు శుక్రవారం స్వర్ణ గిరి దేవాలయం చైర్మన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ మానేపల్లి రామారావు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో స్వర్ణ గిరిలో వాసవి క్లబ్ సభ్యులు ఆర్య వైశ్య కుటుంబ సభ్యులకు 375 జంటలకు సామూహిక షష్టిపూర్తి మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ షష్టిపూర్తి మహోత్సవానికి జమ్మికుంట వాసవి క్లబ్ తరపున సుమారు 20 జంటలు వారి కుటుంబ సభ్యులు షష్టిపూర్తి మహోత్సవంలో పాల్గొన్నారు. షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు అద్భుతమైన ఆతిథ్యాన్ని అందించి బట్టలు పెట్టి వెండి నాణెం బహుకరించిన నిర్వాహకులు. ఈ సామూహిక షష్టిపూర్తి కార్యక్రమం తో పాటు కార్తీక వనభోజన కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రాల నుండి సుమారు నాలుగు వేలమంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి చక్కటి విందు భోజనాన్ని ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ బ్ ఇంటర్నేషనల్ వారికి స్వర్ణ గిరి దేవాలయం చైర్మన్ మానేపల్లి రామారావు కు జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు ఐపిసి రాజ భాస్కర్ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వంగర ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాం

- బాలిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రణవ్
- ఎమ్మెల్యే శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
- ఓటు చోరీ పై ఈసీ కౌశిక్ రెడ్డి చంప చెళ్లు మనిపించింది
- కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** శుక్రవారం నాడు భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, దీనిపై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారని, నివేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. బాలిక మృతదేహాన్ని అడ్డు పెట్టుకొని కౌశిక్ రెడ్డి చేసిన ధర్నా చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, పాప చనిపోయి పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు ఉంటే దీన్ని కౌశిక్ రెడ్డి అదునుగాతీసుకొని పోస్ట్ మార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి ధర్నా చేయడం నీచమైన రాజకీయమని, అప్పుడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని, ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని ఇది సిగ్గుచేటని అన్నారు. కౌశిక్ రెడ్డి లాంటి దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ను దేశంలో ఇంతవరకు చూడలేదని అన్నారు. కౌశిక్ రెడ్డికి అంతలా సహాయం చేయాలి అనుకుంటే నేరుగా అధికారు లతో మాట్లాడి సహాయం చేయాలి కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మంచిదికాదని అన్నారు.

**ఓటు చోరీపై అసత్యపు ప్రచారాలు మానుకో కౌశిక్ రెడ్డి...ప్రణవ్**
ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన కౌశిక్ రెడ్డికి ఎన్నికల సంఘం గట్టిగా బుద్ధి చెప్పిందని,చెంప చెల్లు మనేలా సమాధానం ఇచ్చిం దని ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఓట్లు ఆ అపార్ట్మెంట్ లో ఉన్నాయని సమాధానం ఇవ్వగా బిఆర్ఎస్ నాయకులు తెల్లమొహం వేశారని అన్నారు.

# మూడేళ్ల పోరాటం.. కొలిక్కి వచ్చిన సమస్య

### గత ప్రభుత్వ పాలనలో దళితుల భూమి ఆక్రమణ

### భూ భారతి పోర్టల్ తో దళితుల్లో ఆనందోత్సవాలు

### కబ్జా స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు గత ప్రభుత్వ పాలనలో ధరణి రాకతో సర్వేనెంబర్ 169/%ఖు% లో ఉన్న 2.31 గుంటల తమ ఇండ్ల స్థలాల భూమిని అప్పటి బి ఆర్ ఎస్ నాయకుల ప్రోత్సాహంతో తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నరసయ్యకు అక్రమంగా పట్టా చేయించారు. దీనికోసం అప్పటినుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నామని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కితే మా పైనే అక్రమ కేసులు పెట్టి అప్పటి ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే భూభారతి పోర్టల్ ను ప్రవేశపెట్టడంతో సాదా బైనామాల పరిష్కారం కూడా భూభారతిలో పరిష్కారం చేస్తామని తెలుపడంతో దళితుల్లో ఉత్సాహం వచ్చింది. దీంతో తమ భూ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో సమగ్రంగా పరిశీలించిన రెవెన్యూ అధికారులు శనివారం మోకాపైకి వచ్చి గిరిదావర్ విచారణ చేశారు. గత ప్రభుత్వ పాలనలో తమ భూమి అన్యాక్రాంతం కాగా కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో తమ సమస్య తుది దశకు వస్తుందని తమ కాలనీ పేరు మీద ఇండ్ల స్థలాల భూమి పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయాలని కాలనీవాసులు అధికారులను కోరారు. మూడు సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో జరిగిన పొరపాట్లను సరి చేస్తూ నేడు అధికారులు విచారణ చేపట్టడం సంతోషంగా ఉందని దళితులు ఆనందం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల కాలం పాటు దళితుల కోసం ఇచ్చిన భూమి అలుపెరుగని పోరాటం తర్వాత తుది దశకు రావడం పట్ల దళిత కాలనీ ప్రజలతోపాటు ఆ సమస్యపై పోరాటం చేస్తూ ముందువరుసలో ఉన్న తనుగుల గ్రామానికి చెందిన అంబాల రజనీకాంత్ సంతోషం వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన ప్రణవ్

### రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** వర్షాకాలం సీజన్ కు సంబంధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని ప్రభుత్వం అంచనా వేసిందని,దానికి తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని,దళారులను నమ్మి మోసపోవద్దని,వర్షాకాలం సంబంధించి టార్పాలిన్ కవర్లు, బార్దాన్ సంచలను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. సోమవారం నుండి పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని,దానికి అనుకూలంగా మిల్లర్లతో కూడా మాట్లాడామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం,రైతులు,హమాలీ సంఘం, ఉప్పల్ గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పుట్టలో పాలు పోసి మొక్కులుచెల్లించుకున్న భక్తులు



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** కార్తీక మాసం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట, ఇల్లందకుంట ,వీణవంక మండల కేంద్రాలలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్తీక మాసంలో వచ్చే అత్యంత పవిత్రమైన నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణం లోని శివాలయంలో ఉదయం నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలి రావడం తో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో గల పుట్టల కు పాలు పోసి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ఆలయంలో కొలువుతీరిన నాగమయ్య వద్ద మహిళలు ప్రదక్షిణాలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నాగుల చవితి నాగమయ్యకు పూజలు నిర్వహించినట్లయితే కుజ దోషాలు ఉన్న ట్లయితే తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ మైన విశ్వాసం. పట్టణంలోని స్వామి అయ్యప్ప దేవాలయంతో పాటు హను మాన్ దేవాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజ లను నిర్వహించారు. ఇల్లందకుంట మండ లం లోని శ్రీరాములపల్లి గ్రామంలో కొ లువుదీరిన సంతాన నాగమయ్యేశ్వర దేవాలయంలో ఉదయం నుంచి మహి ళలు పెద్ద మొత్తంలో నాగుల చవితి సం దర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకు న్నారు. శ్రీరాముల పల్లి గ్రామంలో గల సంతానేశ్వర నాగమయ్య స్వామిని దర్శించుకున్నట్లయితే పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. ప్రతి నాగుల చవితి నాగ పంచమి సందర్భంగా భక్తులు ఎక్కువ సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ ఉంటారు. లంగకుంట మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గల దేవాలయాలలో మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# గన్నుతో పాఠాలు నేర్పిన విద్యావేత్త

### -ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభించిన నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం):** క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరడమే కా కుండా ఒత్తిడి నుండి ఉపశ మనం పొందుతారని తద్వారా విజయ అవకాశాలను మెరుగు పరచుకోవడానికి చేయూ తనిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు “అల్ఫోర్స్ డా. వి. నరేం దర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లోని స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కరీంనగర్ జిల్లా ఎస్జిఫ్ కార్యదర్శి వేణుగోపాల్, అకాడమీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి అండర్ 19 బాల బాలికల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యారంగంతో పాటు క్రీడారం గంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించాలని దీనికి కావలసిన వనరులను సమకూర్చి వాటిలో నిష్ణాతులు చేయాలన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో

# ఘనంగా రక్తదాన శిబిరం

### 80 యూనిట్ల రక్తం సేకరణ

### ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం):** కరీంనగర్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల పీటీసీలో శనివారం గివ్ బ్లడ్ సేవ్ లైఫ్ నినాదంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారు లను సీపీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# డ్రైనేజీ అస్తవ్యస్తం... తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

### రోడ్డుపైనే నూతన భవనాల సామాగ్రి

### చెరువును తలపిస్తున్న వైనం



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని శివాలయం సమీపంలో గల డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం భక్తులతో రద్దీగా ఉండే జమ్మికుంట పట్టణంలోని శివాలయం వీధిలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఆ ప్రాంగణమంతా చెరువును తలపిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైప్లైన్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాటు అదే వీధిలో నూతనంగా పలువురు భవన నిర్మాణాలు చేపట్టడంతో వాటికి సంబంధించిన నీరు మొత్తం వృధాగా బయటకు వస్తూ రోడ్డుపై ఉండడంతో తలపిస్తుంది. అదే వీధిలో పాఠశాల తో పాటు చిన్నపిల్లల ఆసుపత్రి ఉండడంతో అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భవన నిర్మాణాలకు సంబంధించిన సామాగ్రిని సైతం రోడ్డుపైనే పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆ మార్గంలో నీరు నిలవకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు. పట్టణంలో ఎక్కడ నూతన భవన నిర్మాణాలు జరిగిన ఇష్టం వచ్చినట్లు రోడ్లను ఆక్రమించుకొని రోడ్డుపై సిమెంటు కంకర ఇసుక పోస్తూ ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా ఉన్నప్పటికీ భవన నిర్మాణ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కనబడుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## వ్యవసాయ

# బావిలో పడి రైతు మృతి



**వేములవాడ, అక్టోబర్ 25 (నినాదం) :** వ్యవసాయ బావిలో పడి రైతు మృతి చెందిన సంఘటనతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీసరి అనిల్ (37) శుక్రవారం రాత్రి పొలం పనుల నిమిత్తం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడ్డాడు. శనివారం ఉదయం అనిల్ కనిపించకపో వడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతకగా బావిలో శవమై తేలాడు. అనిల్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతునికి భార్య లత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య లత ఫిర్యాదు మేరకు ఎస్ఐ చల్ల వెంకట్రాజం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనిల్ మృతి చెందిన వార్త తెలియగానే గ్రామస్తులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని కంట తడిపెట్టారు.

# జాబ్‌మేళాకు విశేష స్పందన...

**నిరుద్యోగ యువతకు**
**ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం...**
**కార్యక్రమాన్ని విజయవంతం చేసిన**
**ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**
**మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి**





**కోదాడ, అక్టోబర్ 25(నినాదం):** గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేళాను చేపట్టినట్లు తెలిపారు.

**నేడు కూడా కొనసాగనున్న జాబ్‌మేళా..**
జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు.డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారుమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



**మిర్యాలగూడ, అక్టోబర్ 25 (నినాదం):** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు విద్యానగర్లో శ్రీ నాగేంద్ర ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఐటిఐ కోర్స్ పూర్తయిన సందర్భంగా2023 – 2025వ సంవత్సర బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాబ్ మేళాలో నిరుద్యోగులు ఉద్యోగ బాధ్యతలుగా చేయటానికి గౌ" మంత్రివర్యులు శ్రీఉత్తమ కుమార్ రెడ్డి హుజూర్నగర్ లో జాబ్ మేళాను ప్రకటించడం జరిగింది. మీరందరూ జాబ్ మేళాలో పాల్గొని మంచి పెర్ఫార్మన్స్ తోటి మిర్యాలగూడ తో పాటు ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న నాగేంద్ర ఇన్స్టిట్యూట్ ఐటిఐ కి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ,17వ వార్డ్ మాజీ తాజా కౌన్సిలర్ లావూరి రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆడోత్ అశోక్ లు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసహాయం



**కోదాడ, అక్టోబర్ 25(నినాదం):** అనంతగిరి మండలం వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రంగస్వామి అకాల మరణం అత్యంత బాధాకరమని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రంగస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి , ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, మండల నాయకులు పోతునూరు లింగయ్య, రాంబాబు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ అక్టోబర్ 25(నినాదం):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున యువత తరలివెళ్లారు. స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మూడు బస్ లలో వెళుతున్న యువతకు జెండా ఊపి ప్రారంభించారు. నిరుద్యోగ యువతకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 275 వివిధ కంపెనీల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. నియోజవర్గం నుండి వేలాది మంది యువకులు ఈ జాబ్ మేళా కు తరలి వెళ్లారని చెప్పారు. తరలివెళ్లిన నిరుద్యోగ యువతకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# రోడ్డెక్కిన అన్నదాతలు

**ధాన్యం కొనుగోలు చేయట్లేదని నిరసన**
**మాడుగులపల్లి కొనుగోలు కేంద్రంలో**
**మొలకలు వచ్చిన ధాన్యం**



**మిర్యాలగూడ, అక్టోబర్ 25 (నినాదం):** మాడుగుల పల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో కాంటాలుకు అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలకలెత్తడంతో రైతులు తీవ్ర ఆందోళనకు చెంది శనివారం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడంలేదని అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన చెంది అద్దంకి నార్కట్పల్లి రహదారిపై రైతులు బైటాయించి ధర్నా చేశారు. జిల్లా మాడుగుల పల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యాన్ని తరలించి దాదాపుగా నెల రోజులు కావస్తున్న అక్కడ సిబ్బంది ధాన్యం కొనుగోలను చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోలు కేంద్రానికి వారం రోజుల క్రితమే ధాన్యం తెచ్చామని క కాంటాలు వేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసి మొలకలు వెతుకుతున్నాయి. ఐకెపి సిబ్బందిని కాంటాలు వేయమని అడిగితే ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తడిసిన ధాన్యం కుప్పలను ఆరబెట్టినప్పటికీ కూడా కొనుగోలు కొనసాగించకపోవడంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ప్రకటనలకే కానీ క్షేత్రస్థాయిలో ఎవరు పనిచేయట్లేదు అని వారు విమర్శించారు. ఇప్పటికైనా పై అధికారులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించాలన్నారు. అకాల వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే ప్రమాదం ఉందని వారు అన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.. స్థానిక తహసిల్దార్ తక్షణమే మా వద్దకు వచ్చి మా సమస్యకు పరిష్కారాన్ని చూపాలని లేకుంటే ఈ ధర్నాను విరమించేది లేదని రైతులు నిలుపుదల చేయలేదు. దీంతో పోలీసులు రైతులను సర్దు చెప్పి త్వరలోనే కాంటాలు వేయిస్తామని చెప్పడంతో ధర్నాను విరమించారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులకు సన్మానం



**కోదాడ, అక్టోబర్ 25 (నినాదం):** అనంతగిరి మండలంలో మూడవసారి నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ రెండవసారి ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ఇరుగు వెంకటేశ్వర్లు లను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ పార్టీ శ్రేణులతో కలిసి అనంతగిరి మండల కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. నూతన సభ్యులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ ప్రింట్ మీడియా జర్నలిస్టులు మండలంలో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ కౌన్సిలింగ్ నెంబర్ కృష్ణ ప్రసాద్ కోదాడ నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ కనగాల నారాయణ. కోదాడ టౌన్ బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి



**మహదేవపూర్ అక్టోబర్ 25, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని నాగేంద్ర గిరి స్వామి అయ్యప్ప దేవాలయంలో శనివారం నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న పుట్టలో ఆవు పాలుపోసి,నైవేద్యాలు, పండ్లు, దీపాలను వెలిగించి నాగమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అయ్యప్ప దేవాలయం పూజారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# విద్యార్థులను ఇబ్బందిపెడితే చర్యలు తప్పవు

**బిట్స్ స్కూల్ ఘటనపై**
**విచారణ చేపట్టాం**
**ఎస్సై నరేష్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులను ఇబ్బందిపెడితే చట్టపరమైన చర్యలు తప్పవని భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి నరేష్‌కుమార్ తెలిపారు. బాలాజీ స్కూల్ లో విద్యార్థులను ఇబ్బంది పెట్టిన విషయమై తమకు స్కూల్ విద్యార్థుల నుండి కానీ, వారి తల్లిదండ్రుల నుండి గాని ఎటువంటి ఫిర్యాదు రాలేదన్నారు. అటువంటి సమస్య ఏదైనా విద్యార్థులు గాని , వారి తల్లిదండ్రులు గాని పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బిట్స్ స్కూల్ టీచర్ పై దాడి చేసిన విషయమై శ్యాంలాల్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, .పూర్తిస్థాయిలో విచారణ చేసి తగు చర్య తీసుకుంటామన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో మాత్రమే నిరసన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలే కానీ విద్యాసంస్థలపై దాడి చేసి ఆస్తి నష్టం చేయడం, విద్యాసంస్థలలో పనిచేస్తున్న సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడితే చట్టపరంగా చర్య తీసుకుంటామన్నారు. పాఠశాల, కళాశాల , హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులను ఎవరైనా ఇబ్బంది పెడితే డయల్ 100 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## చదువుకు పేదరికం అడ్డుకావొద్దు



**నూతనకల్, అక్టోబర్ 25 (నినాదం):** మండల పరిధిలోని ఎర్రపహడ్ గ్రామానికి చెందిన దంతాల అనుష ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించిన తరుణంలో ఆ నిరుపేద వైద్య విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సహాయంతో పాటు విద్యార్థికి సాలువ పూలదండలతో సత్కరించారు.అదే గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి ఉదారతను చాటుకున్నాడు.విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయునికి గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కళావతి మాజీ సర్పంచ్,గుర్రం సత్యనారాయణ,ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 59 మద్యం దుకాణాలకు 1863 దరఖాస్తులు

**జిల్లా ఎక్సైజ్ అధికారి**
**శ్రీనివాస్ వెల్లడి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 2025–27 సంవత్సరాలకు ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 23 నాటికి ముగియగా భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లోని మొత్తం 59 మద్యం దుకాణాలకు 1,863 దరఖాస్తులు రాగా దరఖాస్తు ఫీజు రూపంలో రూ. 55 కోట్ల 89 లక్షల ఆదాయం వచ్చిందని జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లో అత్యధికంగా మల్లంపల్లి గ్రామం, మండలం మద్యం షాపుకు 77 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 మద్యం షాపులకు 726 దరఖాస్తులు రాగా ఫీజు రూపంలో రూ. 21 కోట్ల 78 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 27న జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను భూపాలపల్లి పట్టణం, మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమక్షంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి, ములుగు, ఏటూరు నాగారం ఎక్సైజ్ యూనిట్ లో మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు ఆథరైజ్డ్ రెప్రెసెంటేటివ్స్ ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ కు హాజరు కావాలని ఆయన సూచించారు.

# ఏకగ్రీవంగా లంబాడీ జేఏసీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక




**నల్లబెల్లి, అక్టోబర్ 25 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశాల మేరకు, ఖానాపురం మండలంలో లంబాడీ జేఏసీ ఆధ్వర్యంలో పలు గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఏర్పడినట్లు మండల లంబాడీ జేఏసీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ తెలిపారు. ఈ కమిటీలు మండల సలహాదారులు జాటోత్ బాలు నాయక్, జాటోత్ సదర్ లాల్, బాధవత్ బాలకిషన్ సమక్షంలో ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందర్భంగా మండలంలోని బండమీది మామిడి తండా, బుధరావుపేట టేకుల తండా, బోడియ తండా గ్రామాల్లో నూతన లంబాడీ జేఏసీ గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. బండమీది మామిడి తండా కమిటీ, అధ్యక్షుడు,బానోతు వీరన్న నాయక్ ఉపాధ్యక్షుడు,బానోతు గణేష్ నాయక్ కో–కన్వీనర్,బోడ రవి నాయక్ ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ నాయక్, బోడ రవి నాయక్, బోడ హరిలాల్ నాయక్, జరుపుల రాజ్‌కుమార్ నాయక్, బోడ శ్రీను నాయక్, నునావాత్ కీమా నాయక్, బోడ వెంకన్న నాయక్, అంగోత్ మోతిలాల్ నాయక్ తదితర తండావాసులు పాల్గొన్నారు. బుధరావుపేట టేకుల తండా బోడియ తండా కమిటీలు, అధ్యక్షుడు: బానోత్ రాంబాబు నాయక్ ఉపాధ్యక్షుడు,బానోత్ నాగేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి, బానోత్ రాజేందర్ నాయక్ కార్యదర్శి,లాకావత్ యాకన్న నాయక్ కో–కన్వీనర్,బానోత్ నరేందర్ నాయక్ ఈ కమిటీ స్థాపన కార్యక్రమంలో డి. శంకర్ నాయక్, బి. చందులాల్ నాయక్, వెంకన్న నాయక్ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. లంబాడీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో లంబాడీ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, యువతకు విద్యా, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, కొత్త కమిటీలు గ్రామస్థాయిలో సర్వతోముఖ అభివృద్ధి దిశగా పనిచేయాలి. లంబాడీ సమాజం శక్తివంతమయ్యే దిశలో ప్రతి గ్రామ కమిటీ కీలకపాత్ర పోషించాలి అని అన్నారు. మండల అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి తండాలో ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించడమే మా ప్రధాన ధ్యేయం. గ్రామ స్థాయి కమిటీలు ప్రజలకు దగ్గరగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలి అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు, నాయకులకు తండా వాసులు అభినందనలు తెలియజేశారు.

# కోతికి గిరిజనుల అంత్యక్రియలు



**నూతనకల్, అక్టోబర్ 25 (నినాదం):** ఈ రోజుల్లో మనుషులు చనిపోతే నే పట్టించుకునే నాధుడు లేడు. కానీ చనిపోయిన వానరం కి గిరిజనులు ఘనంగా దహన సంస్కరణలు జరిపిన వింత ఘటన మండల పరిధిలో టీక్యతండ గ్రామంలో చోటుచేసుకుంది.అదే తండాలో దొరికిన తిండి తింటూ అక్కడ జీవించేది.ఇటీవల అనారోగ్య కారణంతో ఆ కోతి మృతి చెందింది.మెకానిక్ సుధాకర్ ఆధ్వర్యంలో దానికి మనుషుల మాదిరిగానే దహన సంస్కరణ నిర్వహించారు.వానరం కి కుర్చీలో ఉంచి స్నానం చేయించి పూలతో అలంకరించి పూజలు చేశారు.పాడే కట్టి జైశ్రీరామ్ నినాదలతో డప్పుల సప్పులతో ఊరంతా ఘనంగా ఊరేగింపు చేశారు.అనంతరం టిక్యతండా,అజ్మీర తండా మధ్య మార్గం డంపింగ్ యార్డ్ పక్కనే బొంద తీసి పుడిచారు.ఈ కార్యక్రమంలో రాజేష్,చంటి, ముఖేష్,శకుంతల,కాంతి,అచ్చాలి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ



**కోదాడ, అక్టోబర్ 25(నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 19వ రోజు శుక్రవారం 500పైగా అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా వెంకట్రాపురం గ్రామానికి చెందిన ఐతనబోయిన వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మి దంపతులు, అనంతగిరి గ్రామానికి చెందిన ఎస్కె హుస్సేన్ జాంగ్రీ దంపతులు, అనంతగిరి గ్రామానికి చెందిన కొండపల్లి వేణుగోపాలరావు లక్ష్మి దంపతులు వారి కుమార్తె స్ఫూర్తి జన్మదిన పురస్కరించుకొని దాతలుగా వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో కొండపల్లి వాసు గురుస్వామీ, పాలిక నరసింహారావు, పి నరసింహారావు, గాదం శ్రీను,కొండపల్లి కిషన్ రావు, కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో అధికశాతం చిన్న పిల్లలను చేర్పించాలి

**సిడిపిఓ ఎల్లమ్మ**



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 25(నినాదం):** మరిపెడ మండల కేంద్రంలో అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఆ సదస్సులో ఐసిడిఎస్ మరిపెడ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజర్ శాతం పెంచాలని,అంగన్వాడి కేంద్రాలు ఉదయం తొమ్మిది గంటలకి ఓపెన్ చేయాలని మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల పిల్లలకు ప్రీస్కూల్ యాక్టివిటీస్ చేయించడం ఎస్ఎం – ఎంఏఎం పిల్లలపై ఎక్కువ దృష్టి పెట్టడం పోషణ మరియు విద్య పూర్తి స్థాయిలో అందించేలా ఉండాలని విధి నిర్వహణలో ఏ అంగన్వాడి టీచర్ గాని తమ వంతు బాధ్యత విస్మరించినట్లయితే వారి పైన చర్యలు తప్పకుండా ఉంటాయని వారన్నారు.అంగన్వాడికి పంపించే పిల్లల తల్లిదండ్రులు మనపై పూర్తి నమ్మకం విశ్వాసంతో పంపిస్తున్నారని వారిని అంగన్వాడి కేంద్రాలలో తమ పిల్లల్లాగా చూసుకుని మళ్లీ సాయంత్రం టైంలో వాళ్ళ అమ్మ నాన్నలకు అప్పచెప్పేయాలని అప్పటివరకు మనం పిల్లల పట్ల తల్లి పాత్రను పోషించి ఐసిడిఎస్ మన ప్రాజెక్టుకు మరియు మన అంగన్వాడి కేంద్రాలకు మంచి పేరు తేవాలని వారు అన్నారు..అంతే కాకుండా అంగన్వాడి కేంద్రాల్లోకి పిల్లల్ని పంపించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో మన ముందుండాలని వారన్నారు..ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ తేజ కళ్యాణి సూపర్వైజర్స్ అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ కళాశాలలో చట్టాలపై అవగాహన



**పెద్దపల్లి (ప్రతినిధి,అక్టోబర్ 25 (నినాదం):** జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ మరియు పీ.జీ కళాశాలలో న్యాయస్థానం చట్టాల అవగాహన సదస్సు "కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ కే.స్వప్న రాణి మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మిస్టర్ సుద్దు శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రధాన అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, న్యాయవ్యవస్థ ప్రాముఖ్యతను అలాగే నేరాల శిక్ష కాలవ్యవధులను, సెక్షలను వివరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఎలాంటి కేసుల బారిన పడకుండా మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అలాగే న్యాయవృత్తి పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధత మరియు సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి డబ్ల్యూ. మెంబర్ శ్యామల న్యాయవాదుల ఆధ్వర్యంలో డ్రగ్స్ విముక్తి కోసం ప్రతిజ్ఞను విద్యార్థులతో కలిసి చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్,గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ కం లోక్ అదాలత్ మెంబర్ అల్లంకి రజని దేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు



**ధర్మారం అక్టోబర్ 25 (నినాదం):** కేంద్ర యూత్ మరియు క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ మై భారత్ మరియు యువ తరంగ్ యూత్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం నంది మేడారం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ముగిశాయి. రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ తరివేణి రాజుకుమార్, యువ తరంగ్ యూత్ అధ్యక్షుడు బండవరం సుమన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ లో కమ్మరి ఖాన్ పేట, కబడ్డీ లో బంజేరుపల్లి జట్లు విజేతలు గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ రేషనేని మహేష్, యువ తరంగ్ యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్, జు... సతీష్, గుమ్ముల సతీష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలి



**మంథని టౌన్ అక్టోబర్ 25 (నినాదం):** పాఠశాల స్థాయి నుంచే పిల్లల లో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాన్ని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని మంథని ఎస్ఐ డి.సాగర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థిని విద్యా ర్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు కో కరికులర్ యాక్టివిటీ లో భాగంగా డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీని నిర్వ హించారు. పాఠశాల నుంచి మంథని పోలీస్ స్టేషన్ వరకు ఈ ర్యాలీని నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ సాగర్ ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాలు కరోనా మహమ్మారి కంటే ప్రమాదకరమైనదని దీనిని నిర్మూలించాలని ... సమాజానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. డ్రగ్స్ ను నిర్మూలించిలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. చిన్నప్పట్నే ఇలాంటి అవగాహన ర్యాలీ చేపట్టడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత చెడు దారి పడుతుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజం పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలకు నిలయమై దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, ప్రవంతి, పోలీస్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 28న మామిడి తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 25.(నినాదం):** ఆదివాసుల దైవం భీమన్న ఆలయాన్ని కబ్జా చేస్తు, గిరిజనేతరుల దాడులను అరికట్టాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ, మెజార్టీ జనాభా ఉందని విధంగా సపోర్ట్ చేయడంతో పాటు భీమన్న గుడి,రెండు ఎకరాల భూమిని వారికి అప్పజేలని అధికారులు చెస్తున్న ప్రయత్నలను అధికారులకు, గిరిజన నేతరులకు వ్యతిరేకంగా ఈనెల 28న తుడుం దెబ్బ కమిటీ ఆధ్వర్యంలోమామడ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోవర్ధన్ పిలుపునిచ్చారు. 9 తెగలకు చెందిన ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

# విద్యార్థులు క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్







**నిర్మల్ (ప్రతినిధి,( భైంసా) అక్టోబర్ 25.(నినాదం):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాటోలి గ్రామంలో తేదీ 25 అక్టోబర్ 2025 నుండి తేదీ 31 అక్టోబర్ 2025 వరకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటేనే సామాజిక సేవ అంకితభావం క్రమశిక్షణ నిస్వార్థ సేవ అన్నది ముఖ్య ఉద్దేశమని, నాకోసం కాదు మీకోసం అన్న నినాదంతో స్వచ్ఛందంగా వాలంటీర్లు వివిధ గ్రామాలకు వెళ్లి సేవ చేయడమనేటువంటిది అభినందనీయమని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు గ్రామాలలోని లోటుపాట్లను కనుగొంటూ, వారిలో వివిధ అంశాల ద్వారా గ్రామాలలో అవగాహన కల్పించడం అనేది ప్రశంసించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య మాట్లాడుతూ కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు క్యాంపస్ టు విలేజ్ అన్న నినాదంతో గ్రామ చైతన్యంలో భాగంగా ఈ వాటోలి గ్రామాన్ని ఎన్నుకొని గ్రామంలో విద్యార్థుల సేవలు ఏ విధంగా అవసరము అని తెలుసుకొని స్వచ్ఛభారత్ తో పాటు మొక్కలు నాటడం సర్వే ద్వారా గ్రామంలో యువతలో చైతన్యం కలిగిస్తూ ఉద్యోగ ఉపాధి రంగాల్లో చైతన్యాన్ని కలిగిస్తూ ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు ఈ ఏడు రోజులలో ప్రతిరోజు మధ్యాహ్నం వివిధ అత్యున్నత డాక్టర్లను మరియు మోటివేషన్ స్పీకర్లను అలాగే యోగా ఇన్స్ట్రక్టర్లను లీగల్ అవేర్నెస్సు లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివిధ సామాజిక సాంస్కృతిక అంశాలలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు అరె రాజు డాక్టర్ ఓం ప్రకాష్ , వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్ అలాగే సీపీడీసీ ప్రెసిడెంట్ డాక్టర్ నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బాజీరావు పాటిల్, మనోజ్ గ్రామ మాజీ సర్పంచ్ సచిన్ ఈ కార్యక్రమంలో , అధ్యాపకులు డా ... దా ... రవికుమార్ దా శంకర్ గంత సుధాకర్ దా సంతోష్ కుమార్ దా ... దా కల్యాన దివ్య రామ్మోహన్ సురేందర్ రాజయ్య మజర్ అబ్దుల్లా కిషన్ శ్రావణ్య అర్షియ ఉజ్మ వాహిద్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోల్లు వేగవంతం చేయాలి





### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 25.(నినాదం):** లక్ష్మణచందా మండల పర్యటనలో భాగంగా మునిపెల్లి శివారులో మొక్క జొన్న కల్లాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అకాల వర్షాలు సంభవిస్తున్న సందర్భంగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కల్లాల వద్దే కొనుగోలు ప్రక్రియ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, కరిపె విలాస్, తక్కల రమణ రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు రమేష్, ముత్యం రెడ్డి, బాపు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఓస రాజు, లక్ష్మణ్, వేణు, జమాల్, అర్జున్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 25.( నినాదం) :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2002లో రూపొందించిన ఎస్ఐఆర్ జాబితాను 2025 ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్-2002 మరియు ఎస్ఎస్ ఆర్-2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి, రెండింటిలోనూ ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను భౌతికంగా మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. కేటగిరీ ఏ'లోని వివరాలను నిర్ధారించి, 'సి', 'డి' కేటగిరీ వివరాలతో అనుసంధానం చేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, సర్ఫరాజ్ పాల్గొన్నారు.

# 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

### విద్యాశాఖ అధికారి మాధవి

**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 25 (నినాదం):** నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పరీక్షల విభాగం డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి, ఒకేషనల్,ఓ ఎస్సిస్సి మార్చి-2026 పరీక్షలు రాసే విద్యార్థులు ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13 తేదీ లోగా ఫీజు చెల్లించాలని తెలిపారు.రూ.50 రూ. ల ఫైన్ తో నవంబర్-29 వరకు,రూ.200 ల ఫైన్ తో డిసెంబర్11 వ తేదీ వరకు, రూ.500 ల లేట్ ఫీజుతో డిసెంబర్29 వరకు ఫీజు చెల్లించవచ్చని,పరీక్ష ఫీజు,దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయులు వద్ద లభిస్తాయని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125 ల, ఫెయిల్ అయిన విద్యార్థులు 3 సబ్జెక్టుల వరకు రూ.110 లు,3 కన్నా ఎక్కువ సబ్జెక్టులు రాసేవారు రూ.125 లు ఫీజుగా చెల్లించాలని,మిగతా వివరాలకు వెబ్ సైట్ సందర్శించాలని, నోటిఫికేషన్ లో సూచించిన ఫీజు కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని,అలా వసూలు చేసిన పాఠశాల లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ ఆధికారి,డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### నాగుల చవితి సందర్భంగా
# నాగదేవతకు ప్రత్యేక పూజలు



**మంథని టౌన్ అక్టోబర్ 25 (నినాదం):** నాగుల చవితి సందర్భంగా శనివారం మంథని పట్టణంలో మహిళలు నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .మహిళలు వేకువజామునే పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. సౌభాగ్యానికి సంతాన ప్రాప్తికి సర్ప పూజ చేయడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం కావున మహిళలు తెల్లవారుజాము నుంచే పట్టణంలోని పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నూతన వస్త్రాలను పుట్టపై పెట్టి పండ్లు పలహారాలను నాగదేవతకు నైవేద్యంగా సమర్పించారు. భక్తులు పుట్టలో పాలు పోయడానికి బారులు తీరారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి






**పెద్దపల్లి డిసిపి కరుణాకర్**

**పోలీస్ శాఖ మెగారక్తదాన శిబిరానికి విశేష స్పందన**

**రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపిన సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్**

**సుల్తానాబాద్, అక్టోబర్ 25 (నినాదం):** ఆపదలోఉన్నవారికిరక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవండి అని పెద పల్లి డిసిపి కరు ణాకర్ యు వతకు పిలుపునిచ్చారు. మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. శనివారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మెగారక్త దాన శిబిరాన్ని నిర్వహించారు.మొదటగా సిఐ సుబ్బారెడ్డి రక్తదానంతో శి బిరాన్ని డిసిపి,ఏసిపి ప్రారంభిం చారు.ఈ శిబిరా నికి సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని కాల్వ శ్రీ రాం పూర్,ఓదెల, ఎలిగేడు, జూలపల్లి, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు తోపాటు పోలీస్ సి బ్బంది యువత అధిక సంఖ్యలో పాల్గొని, 220 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు సంభవించి న ప్పుడు రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని, ఆపదలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటి స్తే, ప్రమాదాలు సంభవించవని అన్నారు. అనం తరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు రెం డు నిమిషాలు మౌనం పాటించారు.సుల్తానాబాద్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 220 మంది చే యడంతోఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.ఈ కార్య క్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్, పెద్దపల్లి సిఐ లు సుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్, సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్ ఎ స్‌ఐలు, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్, తో పాటు కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, పోత్కప ల్లి, ఎలిగేడు ఎస్సైలు రమేష్, సన్నత్ కుమార్, మ ధుకర్, రెడ్ క్రాస్ పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ చైర్మన్ కా వేటి రాజుగోపాల్, లయన్స్ క్లబ్ ప్రతినిధి వలస నీలయ్య , వివిధ పార్టీల, సంఘాల నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయంలో రుద్రాభిషేకం



**సుల్తానాబాద్, అక్టోబర్ 25(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పురాతన శివా లయం లో శనివారం కార్తీక మాసం(నాగుల చవి తి) పురస్కరించుకొని అల్లంకి కౌసల్య అశోక్ దం పతులు వారి కుమారుడు మాజీ ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ స భ్యులు ఆలయ అర్చకుడు వల్ల కొండ మహేష్ వేద మంత్రోత్సవాలతో స్వామి వారికి మధ్య పలు రకాల పండ్లతో రుద్రాభిషేకం నిర్వహించి, 108 తా మర పుష్పములు సమర్పించారు.ఈ కార్యక్రమం లో శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, ఆ లయ అర్చకులు వల్ల కొండ మఠం రజిత మహేష్, కమిటీ సభ్యులు భక్త బృందం పాల్గొ న్నారు .

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



**మంథని టౌన్ అక్టోబర్ 25 (నినాదం):** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని సీఐ రాజు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కష్టపడి చదవాలని ప్రపంచంలో చదువును మించిన సంపద ఏదీ లేదని ఆయన అన్నారు.సన్మార్గంలో ఉంటూ మంచిగా విద్య ను అభ్యసించి తల్లితండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని ప్రభుత్వం అందించే ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించారు.. కళాశాల ప్రిన్సిపల్ కోట ఉష , అధ్యాప కులు పాల్గొన్నారు.

### రక్తదాతలకు గోదావరి అర్బన్ బ్యాంక్
# ఆధ్వర్యంలో కూల్ డ్రింక్స్ పంపిణీ

**మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్**

**గోదావరి అర్బన్ బ్యాంకు వారిని అభినందించిన రక్తదాతలు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 25 (నినాదం):** రక్తదాతలకు గోదావరి అర్బన్ బ్యాంకు మేనేజర్ చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలోమజాకూల్ డ్రింక్స్ పం పిణీ చేశారు.శనివారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని పోలీస్ శాఖ వారు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలకు గోదావరి అర్బన్ మ ల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదా తలకు మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్, అసిస్టెం ట్ మేనేజర్ ఏరుకొండ తిరుపతి, సిబ్బంది మజా కూల్ డ్రింక్స్ అందజేశారు. ఈ సందర్భంగా గోదా వరి అర్బన్ బ్యాంక్ సిబ్బందిని రక్త దాతలు, పలు వురు అభినందించారు.



# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 25.(నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పలువురు ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా మండలాలవారిగా ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అనుమతులు లభించిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, ఇతర ముడి పదార్థాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దశలవారీగా నిర్మాణ పనులు సంబంధిత అప్లికేషన్ లో పొందుపరుస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎస్సై ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25(నినాదం):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు అధికారి కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో శనివారం రాత్రి కౌటాల ఎస్సై డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్థానిక నాయకులు, యువకులు, ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. పోలీస్ అమరవీరుల సంస్మరనార్థం స్థానిక ప్రజలతో కలిసి కౌటాల బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు పోలీస్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించి, విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుం టున్నామన్నారు. ప్రజా శాంతి భద్రతలను కాపాటంలో గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి సామాజిక సేవలోను పోలీసులు ముందుండి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న మద్యం షాపుల లాటరీ డ్రా

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25(నినాదం)** నూతన మద్యం పాలసీ 2025 -27 లో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 32 మద్యం దుకాణాలకు ఈనెల 27న మద్యం షాపుల లాటరీ డ్రా నిర్వహించనున్నట్లు జిల్లా మద్యపాన నిషేధ ఆబ్కారి అధికారి బి. జ్యోతి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 32 మద్యం దుకాణాలకు గాను 680 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు సమగ్ర జిల్లా కార్యాలయం సముదాయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ డ్రా నిర్వహిస్తామని, దరఖాస్తుదారులు ఉదయం 9 గంటలకు జిల్లా కార్యాలయాల సముదాయం లో హాజరు కావలసిందిగా జిల్లా మద్యపాన నిషేధ ఆబ్కారి అధికారి కోరారు.

# కంచర్ల గోపన్న.. నేడు భక్త రామదాసుగా..

**నేడు కీర్తింపబడుతున్న మహనీయుడు...!**
**భద్రాచలం కేంద్రంగా సాక్షాత్ శ్రీరామచంద్రునికే ఆలయాన్ని నిర్మించిన రామదాసు...!**

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామంతో విడిదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకున్నాడు.. భక్తరామదాసు కున్న అనుబంధంపై ప్రత్యేక కథనం...!**








**పాలేరు అక్టోబర్.25( నినాదం):** పూర్వం సరిగ్గా 424 సంవత్సరాల కిందట అంటే 1620లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జన్మించిన కంచర్ల గోపన్న భద్రాచలం కేంద్రంగా ఆలయాన్ని నిర్మించడమే కాకుండా ఏ తీరుగ నను దయ చూచెదవో ఇనవంశోత్తమ రామా! నా తరమా భవ సాగరమీదగ నళిన దళేక్షణ రామా!'పాహి రామప్రభో పాహి రామప్రభో,దాశరథీ కరుణాపయో నిధీ'లాంటి కీర్తనతో రాములవారిని కీర్తించిన ఆధ్యాత్మిక, సామాజిక వాగ్గేయ కారుడు భక్త రామదాసు.అతని మేనమామ మాదన్న ఆనాటి గోల్కొండ నవాబు తానీషా,దగ్గర కొలువులలో పెద్ద ఉద్యోగిగా ఉండేవారు. తానీషా పరిపాలనలో పాల్వంచ పరగణాకు తాసిల్దార్ గా పనిచేయడానికి ముందు నేలకొండపల్లి గ్రామంలో రామదాసు నివసించేవారు.రామదాసు నివసించిన ఇల్లును 1955లో భక్త రామదాసు స్మారక భవనంగా మార్చడం జరిగింది.అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 1983 నుండి భక్త రామదాసు ధ్యాన మందిరంగా మార్చి, నాటి నుంచి ఈ ప్రాంతంలో సీతారాముల కళ్యాణమైన శ్రీరామన వమి వేడుకలను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తరామదాసు గా ప్రసిద్ధికెక్కిన కంచర్ల గోపన్న పుట్టిన నేలకొండపల్లి గ్రామం ఖమ్మం పట్టణానికి 23 కిలోమీటర్ల దూరంలో ఖమ్మం-కోదాడ రహదారిపై ఉంటుంది.తండ్రి లింగనమంత్రి,తల్లి కామాంబ. నేలకొండపల్లిలోని వేణుగో పాలస్వామి వారి వరప్రసాదంగా పుట్టారని భావించిన తల్లిదం డ్రులు, గోపన్నగా నామకరణం చేశారు.నేటికి ఈ గ్రామంలో వేణుగోపాలస్వామి దేవాలయం భక్తులను ఆకర్షిస్తూనే ఉంది. అంతేకాకుండా ఈ ప్రాంతంలోనే రామదాసు వాడిన బావి నేటికీ,నాటి చరిత్ర ఆధారాలుగా నిలిచింది.భక్త రామదాసు ధ్యాన మందిరం కేంద్రంగా ప్రతి ఏడాది మాఘశుద్ధ తదియ రోజున రామదాసు జయంతి వేడుకలను,ప్రతి ఏడాది వైశాఖ మాసం ఆరాధనోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఈ ధ్యాన మందిరం కేంద్రంగా ఆధ్యాత్మిక కార్యక్ర మాలను కూడా నిర్వహిస్తుండడం విశేషం.ఇదిలా ఉండగా 2000 సంవత్సరంలో ప్రస్తుతం రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ప్రోత్సాహంతో,నాటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఎ.గిరిధర్ చొరవతో ధ్యాన మందిరం ఆధునీకరించి ప్రఖ్యాత సంగీత విద్వాంసులు స్వర్గీయ బాలమురళీకృష్ణ చేతులమీదుగా పునఃప్రారంభించారు. అంతేకాకుండా 2007 సంవత్సరంలో భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఈ ధ్యాన మందిరాన్ని దత్తత తీసుకొనిఒక అర్చకున్ని నియమించి నిత్య పూజలు, దూప,దీప నైవేద్యాది కేంకర్యాలు జరిగేట్లు చూస్తున్నారు.దసరా ధనురాస్మ ఉత్సవాలను కూడా నిర్ణయించడం ఇక్కడ విశేషం.అలాంటి మహానీయుడు విగ్రహాన్ని నేలకొండపల్లి సెంటర్ నందు ఏర్పాటు చేసి అతని గుర్తించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ పాపమే రైతులకు శాపం

**ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి**
**ముంపు బాధితులతో కల్వకుంట్ల కవిత**





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్25 (నినాదం) :** ఇటీవల నిజామాబాద్ జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపు వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని, కనీసం సర్వే చేయలేదని నష్టం వివరాలు అంచనా వేయకపోవడం దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం యంచ గ్రామస్థులను పంట నష్టంపై శనివారం రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు యూరియ సప్లయ్ చేయటం రాని ప్రభుత్వానికి నీళ్ల గురించి ఏం తెలుస్తుందని విమర్శించారు. గోదావరి పరివాహక ప్రాంతం నవీపేట మండలంలో గతంలో ఎన్నడు లేనంత నష్టం జరిగిందని, ఇది దేవుడు చేసింది కాదని ఈ సారి ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు చేసిన పాపమిదని ఆరోపించారు. పొలాల్లో పది రోజులు నీళ్లు నిలబడి ఉన్నాయని, అంతకుముందు మనం వరదలు వచ్చిన తట్టుకునే విధంగా సిద్ధంగా ఉండేవాళ్లమన్నారు. ఈ ప్రభుత్వానికి ఆ సోయి లేదని, యూరియ కూడా ఇవ్వటానికి సరైన ప్రణాళిక లేదన్నారు. కానీ ఈసారి అలాగే నిల్వ ఉంచారని మొత్తం గేట్లు ఎత్తకుండా సగమే ఎత్తారని, అంటే రైతులను మోసం చేయటం తోనే ఈ ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. వరంగల్ లో రైతు డిక్లరేషన్ పేరు చెప్పి ఏమీ చేయలేదని, రెండేళ్లు అనేకం భరించామని, రెండేళ్లలో ఒకేసారి బోనస్ ఇచ్చి ఉషారుతనం అంతా రైతుల దగ్గరనే ప్రదర్శిస్తున్నారం"న్నారు. రైతులు పంట సగం అమ్ముకున్న తర్వాత కాంటాలు పెడుతున్నారని, కొంత పంట మాత్రమే కొని కొందరికే బోనస్ ఇస్తున్నారని, మన కళ్లముందు జరుగుతున్న మోసాలనే నేను చెబుతున్నానన్నారు. మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు సహా ఖమ్మం మంత్రులు మా నిజా మాబాద్ రైతులను ముంచారని, తుమ్మల మీరు తెలంగాణకు మంత్రి అని మరిచిపోవద్దని, అందరూ రైతుల గురించి ఆలోచించాలని, మా నవీపేట మండలంలోని 9 గ్రామాల్లో 5 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కలెక్టర్ కు ఎమ్మార్వోలు తప్పుడు లెక్కలు రాశారని, మళ్లీ అధికారులను పంపించి నీతిగా నిజాయితీగా లెక్కలు రాయించాలని, కేసీఆర్ హయాంలో మనం అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లను 9 వేల మందిని పెట్టుకున్నామ న్నారు. వారంతా సరైన లెక్కలు రాసి కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని కోరుతున్నానన్నారు. పది రోజుల పాటు పంట మునగటంతో రైతులు పుట్టెడు శోకంలో ఉన్నారని, వారికి ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కలెక్టర్ నవీపేట్ మీరే వచ్చి విజిట్ చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు ఇవ్వాలని సీఎంను, వ్యవసాయ మంత్రిని డిమాండ్ చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతుల సమస్యపై దయచేసి శ్రద్ధ పెట్టాలని, మీరు చెబితే తప్పకుండా కలెక్టర్ వింటారని, బోధన్ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. మక్క ఇప్పటికే వచ్చి ఉన్నదని, ఇంత వరకు పట్టించు కోవటం లేదని పసుపు పంటకు మద్దతు ధర ఇస్తామని చెప్పి పట్టించుకో వటం లేదన్నారు. సోయ రైతుల పంటను కూడా కొనుగోలు చేయలేదని, రైతులకు సంబంధించి ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని కోరుతున్నానన్నారు. మహిళలకు రూ. 2500, తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. రేవంత్ రెడ్డి నోటికి మొక్కాలని, ఆయన తులం బంగారం ఇస్తా అన్న తర్వాత రేట్లు భారీగా పెరుగుతున్నాయని, ధరలు ఆకాశానికి అంతకుముందే తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీల పెన్షన్, వృద్ధాప్య పెన్షన్ ను 4 వేలు చేయాలని, ఈ కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ఏమని చెప్పాలని, బతుకమ్మ చీరలు రెండు ఇస్తామన్నారని,కానీ తెలంగాణ తల్లి చేతుల నుంచే బతుకమ్మను తీసేశారన్నారు. గెలవటానికి బొంకిండు తప్ప రేవంత్ రెడ్డికి తెలంగాణ మీద, బతుకమ్మ మీద ప్రేమ లేదని విమర్శించారు. పిడికి లెత్తి పోరాటం చేస్తేనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఇక్కడి రైతుల సమస్యను ఇంతటితో వదిలి పెట్టనని, సీఎం, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. కలెక్టర్ కచ్చితంగా రైతుల వద్దకు రావాలని, రేపు నిజామాబాద్ లోనే ఉంటానని, అవసరమైతే రైతులతో కలిసి కలుస్తానన్నారు.

# ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లకు రెవెన్యూ శాఖపై అవగాహన కలిగి ఉండాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ అక్టోబర్ 25(నినాదం):** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ శాఖల పనితీరుపై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు. ఇటీవల జరిగిన టిజిపిఎస్సి గ్రూప్ ఒన్ లో మంచి ర్యాంకుతో డిప్యూటీ కలెక్టర్ పోస్టులు పొందిన మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎం.పవన్ కుమార్, ఎం.వెంకటేశ్వర్లు లను రాష్ట్ర ప్రభుత్వం ప్రోబెషన్ పీరియడ్ నల్లగొండ జిల్లాలో నిర్వహించేందుకు కేటాయించారు. మిర్యాలగూడ, దేవరకొండ రెవిన్యూ డివిజన్ లలో వారు క్షేత్ర స్థాయిలో రెవిన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లి అవగాహన పొందుతున్నారు. రెవిన్యూ శాఖయే కాక ఇతర శాఖల పనితీరు తెలుసుకుంటున్నారు. మిర్యాలగూడలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ సలహాలు పొందుతూ డివిజన్ పరిపాలన అధికారి బి.శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ క్షేత్ర స్థాయిలో రెవిన్యూ పనులు, భూ భారతి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకీ ముందు క్షేత్ర స్థాయిలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ చేసే విచారణ, ల్యాండ్ సర్వే, ఆస్తిమార్పిడి, నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అస్సెస్మెంట్ కాకుండా పంచాయతీ రాజ్, మునిసిపల్ పరిపాలన, ఆర్ అండ్ బి, పిహెచ్సి, ప్రభుత్వ వైద్యశాలల నిర్వహణ, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడీలు తదితర అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ జాబ్ కాబట్టి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని అర్థమవుతుందన్నారు.

# జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 25 (నినాదం) :** ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానాకాలానికి సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు తక్షణమే బ్యాంకు గారెంటీలు సమర్పించాలని కోరారు.ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానకాలం ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు వారి మిల్లులలో దించుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని చెప్పారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలు, పంట మీద దాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉన్నందున నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దించుకోవడంలో జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకొని రైతులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అవంతి పురంలోని సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాక బాయిల్డ్ రైసు, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్ ఓనర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరి బోగవల్లి వెంకటరమణ చౌదరి ( బాబి ), మిల్లర్లు శ్రీనివాస్ , గందె రాము. సంతోష్ రెడ్డి. మిల్లర్లు అధికారులు తదితరులు ఉన్నారు.

NINADAM CINEMA


# నా దొంగమొగుడు తెల్లటి దుస్తులు వేశాడు

**ప్రశాంత్ నీల్ దుస్తుల ఫోటపై భార్య పోస్ట్ వైరల్**



సినిమా ప్రపంచంలో తన కంటూ ప్రత్యేకమైన గుర్తిం పు తెచ్చుకున్న కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, ఎప్పుడూ తన సినిమాల తోనే కాదు, తన స్టైల్తో కూ డా చర్చల్లో ఉంటారు. పుట్టిం ది బెంగళూరులో అయినా తెలుగు కుటుం బానికి చెందిన ప్రశాంత్ చిన్నప్పటి నుంచి టాలీవుడ్ ప్రభావంలో పెరిగాడు. ఆ ప్యాషన్నే ఆయన కెరీర్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన దర్శకత్వం వహించిన కేజీఎఫ్ చాప్టర్ 1, 2, అలాగే సలార్ చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్గా నిలిచాయి. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ వర్కింగ్ టైటిల్ పేరుతో ఓ భారీ సినిమా తెరకెక్కిస్తున్నారు. అయితే ప్రశాంత్ నీల్ సినిమాల్లో ఒక కామన్ ఫీచర్ అందరికీ తెలుసు ఆయన సినిమాలు అన్నీ డార్క్ షేడ్, ఇంటెన్స్ మూడ్ లోనే ఉంటాయి. హీరో నుంచి సపోర్టింగ్ ఆర్టిస్టుల వరకు అందరూ బ్లాక్ డ్రెస్ల్లో కనిపిస్తారు. షూటింగ్ లొకేషన్లు కూడా పొగతో, బొగ్గు బ్యాక్డ్రాప్లతో నిండిపోతాయి. ఈ కారణంగా అభిమానులు సరదాగా 'నీల్కి ఈ బ్లాక్ మీద పిచ్చేంటి' అని కామెంట్లు చేస్తుంటారు. అయితే, ఈ సారి మాత్రం ప్రశాంత్ నీల్ తన అభిమానులను ఆశ్చర్యపరిచాడు.

# రెండులారీల థాంక్స్.. అల్లు అర్జున్కు శివ రిప్లై



నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శివ నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. తెలుగు ఇండస్ట్రీ గురించి చెప్పాల్సి వస్తే.. 'శివ'కు ముందు.. తర్వాత అని చెబుతా రని అన్నారు. ఈ రీరిలీజ్ను సెలబ్రేట్ చేసుకోవడానికి రెండు లారీల పేపర్స్ తీసుకెళ్లండి అని అభిమానులకు చెప్పారు. ఈ వీడియోను పోస్ట్ చేసిన నాగార్జున.. 'డియర్ అల్లు అర్జున్ రెండు లారీల థాంక్స్.. అని క్యాప్షన్ పెట్టారు.

# రాజాసాబా ప్రమోషన్లో కొత్త ఒరవడి

**ప్రత్యేకంగా షూట్ చేస్తున్న ప్రమోషన్ వీడియో**




ప్రభాస్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఒక ఆసక్తికరమైన వార్త తెర మీదకు వచ్చింది. 'రాజా సాబ్' సినిమా విడుదలకు ముందు చిత్ర యూనిట్ మరో ట్రైలర్ను విడుదల చేయాలని యోచిస్తోంది. అయితే, ఈసారి ట్రైలర్ విషయంలో దర్శకుడు మారుతి ఒక సరికొత్త పద్ధతిని అనుసరించబోతున్నారు. సాధారణంగా సినిమాలలోని కీ షాట్స్తో ట్రైలర్ కట్ చేస్తుంటారు. కానీ, 'రాజా సాబ్' కోసం విడుదల చేయబోయే ఈ రెండో ట్రైలర్ను సినిమాలోని సన్నివేశాలతో కాకుండా, దీనికోసం స్పెషల్గా షూట్ చేయాలని దర్శకుడు మారుతి భావిస్తున్నారు. ఈ స్పెషల్ వీడియో ప్రమోషనల్ వీడియోలా ఉంటూనే, పూర్తిస్థాయి ట్రైలర్ అంత ఎఫెక్ట్ను కలిగించేలా డిజైన్ చేయబోతున్నారు. ఓ రకంగా చూస్తే, సినిమా ప్రమోషన్స్లో 'రాజా సాబ్' తో ఒక కొత్త ట్రెండ్ మొదలు కావచ్చు. అయితే ఇది పూర్తిగా కొత్త స్ట్రాటజీ అని చెప్పలేం. ఎందుకంటే సినిమా మీద ఆసక్తి కలిగించేలా ఉన్నా కొన్ని డైలాగ్స్, షాట్స్ తో చేసిన కొన్ని ట్రైలర్స్ ఇప్పటికే రిలీజ్ చేసి తర్వాత సినిమాలో అవి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ సినిమా విషయంలో కూడా దాదాపుగా అదే స్ట్రాటజీ ఫాలో అవ్వబోతున్నారు. ఈ వినూత్న ప్రమోషనల్ స్ట్రాటజీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.


# ది గర్ల్ ఫ్రెండ్.. అందరికీ కనెక్ట్ అయ్యే కథ



రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుంది చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది.

# పురుషాధిక్యంలో మౌనమే సమాధానం

**కాజోల్ టాక్ షోలో జాన్వీ ఆసక్తికర విషయాలు**



పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సిందేనని నటి జాన్వీకపూర్ అభిప్రాయపడ్డారు. తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్జోహార్తో కలిసి జాన్వీ సందడి చేశారు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం రామ్చరణ్-బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

# ఖైదీ-2 సీక్వెల్లో బిజీగా లోకేశ్ కనగరాజ్



దర్శకుడు లోకేష్ కనగరాజ్ చివరిగా రజనీకాంత్ హీరోగా కూలీ అనే సినిమా చేశాడు. అతని గత సినిమాలతో పోలిస్తే, ఆ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. చెప్పుకోదగ్గ కలెక్షన్స్ వచ్చాయి, కానీ లోకేష్ కెరీర్లోనే అది వీకెస్ట్ వర్క్ అనే ముద్ర పడింది. ఈ సినిమా తర్వాత కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి చేస్తున్న సినిమా కూడా లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తాడని అందరూ భావించారు. అయితే, అది నిజం కాదని తర్వాత తెలిసింది. అయితే, ఎట్టకేలకు మరోసారి రజనీకాంత్ అనే సినిమా చేసి హిట్ కొట్టాలని ఆయన ప్రయత్నం చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. తాజాగా అందుతున్న సమాచారం మేరకు, లోకేష్ తన తర్వాతి సినిమాగా కార్తి హీరోగా నటించిన ఖైదీ సినిమాకి సీక్వెల్గా ఖైదీ 2 చేయబోతున్నాడు. ఈ సినిమా లోకేష్ కనగరాజ్ సినిమాకి యూనివర్స్లో భాగంగా ఉండబోతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా అధికారిక సమాచారం. కార్తి హీరోగా వచ్చిన ఖైదీ సినిమా అప్పట్లో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787